సంపుటం 11 సంచిక 270

స్థాపితము 1925 రిజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 28-8-1958 గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100901

పత్రికలవారికి రైల్వే కన్సెషన్లు

హైద్రాబాదు, ఆగస్టు 27: ప్రస్తుతానికి ఢిల్లీలో ఉంటూ కేంద్ర ప్రభుత్వంచే పరిగణింపబడిన పత్రికా విలేఖరులకు లభింపజేస్తున్న కన్సెషనల్ మైలేజి కూపన్లను అక్టోబర్ 1 నుండి రాష్ట్రప్రభుత్వాలచే పరిగణింపబడిన విలేఖరులకు కూడా లభింపజేయడానికి కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశించింది.

రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టరు నుండి సర్టిఫికేటు పొందిన విలేఖరులకు యీ రైల్వే కన్సెషనల్ మైలేజి కూపన్లు లభిస్తాయి. [యు. పి. ఐ]

31-8-1958 న ప్రారంభము

హోటల్ వుడ్‌ల్యాండ్స్

పబ్లిక్ గార్డెన్సు ఎదుట, నాంపల్లి హైద్రాబాద్ (ఎ.పి)

ప్రో: యలమంచిలి సుబ్బారావు.

జాతీయచైనా రక్షణబాధ్యతను అమెరికా విడువదట

పాయ్ కమిటీకినాల్గు వేల దరఖాస్తులు

చాలావరకూ ఆధారరహితంగా ఉన్నాయనీ 2700దరఖాస్తులు పరిష్కరింపబడ్డాయనీ తెలివిడి

హైద్రాబాద్, ఆగస్టు 27

తెలంగాణ ఉద్యోగుల కష్టనిష్ఠూరాల విచారణకై నియమింపబడిన పాయ్ కమిటీకి మొత్తం 4 వేల ఫిర్యాదులు-దరఖాస్తులు చేరగా వాటిలో 2700 దరఖాస్తులు పరిష్కరింపబడ్డాయనీ యీ పరిష్కృతమైనవాటిలో 2400 దరఖాస్తులు ఉపాధ్యాయులనుండి చేరినవేననీ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

రాష్ట్రప్రభుత్వం నియమించిన పాయ్‌కమిటీలో అధ్యక్షుడుగా ఛీఫ్ సెక్రెటరీ శ్రీ ఎం.పి. పాయ్, సభ్యులుగా వైద్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్.గుప్తా, రెవెన్యూబోర్డు మెంబరు గులాం హైదర్ ఉన్నారు.

కమిటీకి చేరిన వివిధ దరఖాస్తులలోని అంశాలపై ఇంతవరకూ కమిటీ కావించిన సిఫార్సులన్నీ ఏకగ్రీవంగానే జరిగాయని నేడు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు. వారానికి సందర్శనల దరఖాస్తుల చొప్పున పాయ్ కమిటీ పరిశీలిస్తున్నదనీ మరో 1300 దరఖాస్తులు మిగిలి ఉన్నాయనీ ఆ ప్రతినిధి వెల్లడించారు.

పాయ్‌కమిటీకి చేరిన దరఖాస్తులన్నీ మూడురకాల ఫిర్యాదుల్ని పేర్కొన్నాయి: (1) ప్రయాణభత్యం బిల్లులు చెల్లించడంలో జాప్యం. (2) మునుపు లేనటువంటి కొన్నికనీస యోగ్యతల్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొన్నందున మునుపటి రీతిని ప్రొమోషన్లు లభించడంలేదు. (3) తాత్కాలికోపాధ్యాయుల పేస్కేళ్ల రివిజన్ విషయంలో తగు ఉత్తర్వులులేనిదే అంగీకరించడానికి అకౌంటెంట్ జనరల్ నిరాకరించడం. తరువాత యీ పరిస్థితి తగు ఉత్తర్వులు చేరినందున పరిష్కారమైంది.

చాలా ఫిర్యాదులు ఆధారరహితంగా ఉన్నాయని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు. తమను చాలా కష్టపెడుతున్నారని పలువరదాస్తుల్లో ఉందనీ ఇంతమాత్రాన ఇది "కావాలని అరుపుతున్న అన్యాయం"గా పరిగణించే వీలులేదనీ ఆయన అన్నారు.

ఈ మారు కమిటీ సమావేశంలో కమిటీ కృషిని వివరించగల పత్రికా ప్రకటన తయారు చేయబడగలదట. [ఎ-ఎన్-ఎస్]

"భారత రాజకీయ రంగ అవగాహన" అనే విషయంమీద ఈనెల 29,30,31 తేదీలలో జిజ్ఞాసా సమితి నిర్వహించే ఉపన్యాసాలలోని రెండవ రోజు కార్యక్రమం మాత్రం శని వారం, 5-30 గంటలకు న్యూసైన్సు కాలేజీ కిటికీలు శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయంలో జరుగుతుంది.

సబ్ ఇన్‌స్పెక్టరుపై హత్యా ప్రయత్నం

నేరం ఋజువుకాలేదని ముద్దాయిల విడుదల

తెనాలి, ఆగస్టు 27

భట్టిప్రోలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం.ఎస్. బాలసుందరంపై, ఫిబ్రవరి 10 వ తేదీన రాత్రి గం॥ 8-30 లకు ఆ గ్రామ సమీప ములో వాకాసు శ్యామరావు, ఆదిగొప్పుల రాఘవయ్య అనే యిద్దరు వ్యక్తులు, కత్తి, బరిసెలతో దాడిజరిపి హత్యచేయటానికి ప్రయత్నించారని శిక్షాస్మృతి 120 (బి) 307 సెక్షన్లక్రింద పోలీసులు తెచ్చిన అభియోగాన్ని అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ కె. చంద్రపాల్ గారు విచారించి నేరాలు ఋజువు కాలేదని ముద్దాయిలను విడుదలచేస్తున్నామని తీర్పుచెప్పిరి.

నేరారోపణల కథనం:- వెల్లటూరులో నున్న పోలీసు స్టేషను 1957 నవంబరు 15 వ తేదీన భట్టిప్రోలుకు మార్చుటము జరిగినది. శ్రీ బాలసుందరం ఈ స్టేషన్‌లో పనిచేస్తూ వుండేవారు. పోలీసు స్టేషన్ భట్టిప్రోలుకు తరలించిన సరియైన ఇల్లుదొరకక వీరు వెల్లటూరులోనే నివసిస్తూఉండేవారు. ఫిబ్రవరి 10 వ తేదీ రాత్రి 8 న్నర గంటలకు శ్రీ బాలసుందరం గారు సైకిల్‌పై భట్టిప్రోలునుంచి తిరిగివెడుతుండగా బియ్యంమిల్లు సమీపములో ముద్దాయిలిద్దరు రోడ్డుకు చెరియొక ప్రక్కనుంచివచ్చి ఆయన మీద పడి చంపటానికి ప్రయత్నించారు. వీరిలో ఒకరివద్ద కత్తి, రెండవవారివద్ద బరిసె ఉన్నాయి. ముద్దాయిలిద్దరూ శ్రీ బాలసుందరం గారిని తీవ్రంగాగాయపరచి వారివద్దవున్నఆయుధాలను ఒకచెప్పులజతను అక్కడవదలేసి పారిపోయారు.

ఈ సంఘటనకు ముందు శ్రీ బాలసుందరం తనపై తెచ్చిన సారానేరానికి ప్రతీకారంగా మొదటిముద్దాయిఆయనను చంపటానికి కుట్రపన్నాడు.

నేరారోపకులు నేరకించిన సాక్ష్యాధారములు ఒకదానితో ఒకటిలతకటం లేదని మొదటిముద్దాయిపై చేసినఅభియోగం అసలు ఋజువుకాలేదని, ఈపరిస్థితులలో ముద్దాయిలిద్దరినీ విడుదల చేస్తున్నామని జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు. నేరారోపకులు 20 మంది సాక్షులను ప్రశ్నించారు. 28 పత్రాలను, 9 వస్తువులను జడ్జి ఎదుట ఉంచారు. ముద్దాయిల తరపున రెండు పత్రాలు మాత్రమే దాఖలయ్యాయి. అదనపు పబ్లిక్ ప్యాసిక్యూటర్ శ్రీ ఎస్. నీరజరావు. మొదటి ముద్దాయి తరపున శ్రీ పి ఎస్.టి. శాయి వాదించారు.

నాల్గవ యువజనోత్సవాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలలచే

హైద్రాబాదు, ఆగస్టు 27

ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల నాల్గవ యువజన దినోత్సవం ఆగస్టు 29వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర గవర్నర్ భీమసేన సచార్ చే నిజాం కళాశాలలోని సాలార్‌జంగ్ హాలులో ప్రారంభించబడగలదు. ఈ ఉత్సవాలు ఈ నెలాఖరువరకు కొనసాగుతాయి తుది రోజు కార్యక్రమానికి జస్టిస్ పి. జె రెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి రెడ్డి బహుమతుల పంచుతుంది.

ఇది స్వయంకృత అపరాధమే!

హైద్రాబాద్, ఆగస్టు 27

మునుపటి హైద్రాబాద్ ప్రభుత్వంక్రింద సబ్ రిజిస్ట్రారుగా పనిచేసి బర్తరఫ్ కాబడిన ఒక ఉద్యోగి దొంగ ఉత్తర్వులు సృష్టించి రాష్ట్రాలపునర్నిర్మాణ సందర్భంగాబొంబాయి రాష్ట్రానికి పంపబడినట్లు ప్రవర్తించి బొంబాయి ప్రభుత్వం క్రింద ఉద్యోగం సంపాదించాడు. ఆయన తొమ్మిది నెలలు ఉద్యోగము చేసిన తరువాత దొంగ వ్యవహారం బయటపడి తిరిగి బర్తరఫ్ చేయబడినాడు.

తనకేవో కొన్ని కష్ట నిష్ఠురాలున్నాయని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆయన దరఖాస్తు పెట్టుకోడంతో దొంగ వ్యవహారం బయటపడింది. (యు-పి-ఐ)

నేడే వర్తకుల హర్తాళం

జంటనగరాలలో ఆక్రాయి వృత్తిపన్నుకు అధికేపణగా

హైద్రాబాద్, ఆగస్టు 27

హైదరాబాద్ ట్రేడ్ అసోసియేషన్, హోల్‌సేల్ గ్రెయిన్ మర్చంట్సు అసోసియేషన్ మున్నగు అరడజను సంస్థలకుపైగా జంటనగరాలలో ఈ నెల 28న వర్తకులు జరుపనున్న హర్తాళంలో పాల్గొనని నిశ్చయించాయి.

ఈ హర్తాళాన్ని ఆక్రాయిమరియు వృత్తిపన్నుకు ఆక్షేపణ కమిటీ జరుపుచున్నది.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రస్తావన

ఫిలిప్పీన్స్‌లోని దళాలకు సిద్ధంగా ఉండుమని ఉత్తర్వు

వాషింగ్టన్, ఆగస్టు 27

జాతీయ చైనాకు అమెరికా ఎల్లప్పుడూ సాయంచేస్తుందనీ తన బాధ్యతలను తాను ఎన్నడూ విస్మరింపదనీ నేడు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ యీవేళ విలేఖరులగోష్ఠిలో దూర ప్రాచ్య పరిస్థితిని గురించి ప్రస్తావించి అన్నాడు.

ఒకప్రశ్న కాతడు జవాబిస్తూ జాతీయ చైనా రక్షణవ్యవస్థకు క్విమోయ్ మాట్సూ దీవుల ప్రాధాన్యం ఎంతో ఉందని పేర్కొన్నాడు.

కమ్యూనిస్టుచైనా ఈ దీవులపైన దాడిచేస్తే అమెరికా ఏ చర్యలు తీసుకుంటుందన్న ప్రశ్నకాయన నేరుగా జవాబుచెప్పలేదు.

ఫిలిప్పీన్స్‌లో అమెరికా దళాలకు సిద్ధంకమ్మని హెచ్చరిక

ఫిలిప్పీన్స్‌లోగల అమెరికా స్థావరాలందు ఉన్న అమెరికా నౌకా, వైమానిక దళాలన్నింటికీ ఫార్మోజా ప్రాంతంలో తీసుకోవలసిన రాగల చర్యల దృష్ట్యా సంసిద్ధంగా ఉండాలని తూర్పింగ్‌టన్ నుండి ఉత్తరువు వెళ్ళినట్లు తెలుస్తున్నది. ఫార్మోజాలో అమెరికా నౌకాదళాలకు తక్షణమే విమానదళాలు సాయంగా పంపాలని అమెరికా రక్షణశాఖ తలపోసిందట.

ఐసెన్‌హోవర్ దంపతులు బహుశా శుక్రవారం ఉదయం బయలుదేరి వాషింగ్టన్ నుండి రోడ్‌దీవిలోని న్యూపోర్టుకు విశ్రాంతికై వెళ్తారని నేడు వైట్ హౌస్ ప్రతినిధి ప్రకటించాడు.

ఐసెన్‌హోవర్ నేటిగోష్ఠిలోమధ్య ప్రాచ్యసమస్యను కూడా ప్రస్తావించి అరబ్ తీర్మానంవల్ల మధ్యప్రాచ్యంలో శాంతికి అవకాశం లభించింది కాని ఆశాంతి అవకాశాలు ఒక స్పష్టరూపం తాల్చలేదన్నాడు. (యు-పి-ఐ)

విద్యుత్ప్రమాదంలో 6 గురి మృతి, 22గురికి గాయాలు

పెషావర్ వద్ద సంఘటన

పెషావర్, ఆగస్టు 27

ఇక్కడ ఒక భూగర్భ విద్యుచ్ఛక్తి మార్గ నిర్మాణంలోపనిచేస్తున్న అర్గురు విద్యుచ్ఛక్తి షాక్‌వల్ల చనిపోయారు. ఇదే సంఘటనలో మరో 22 గురు గాయపడ్డారు.

అనధికార వార్తల ద్వారా 30 మంది చనిపోయారని తెలుస్తున్నది. గాయపడ్డ వారిలో పలువురి పరిస్థితి అందోళనకరంగా ఉందట.

చిరరాశి ఒక యంత్రంవద్ద పని చేస్తుండగా ఆకస్మాత్తుగా నీలపుమంటలు లేచి ఏదో ప్రేలుడు శబ్దంవినిపించింది. తర్వాత చూడగా మరణించినవారు గాయపడినవారు భూమిపై పడి ఉన్నారు.

కేరళలో కాంగ్రెసు-పి.ఎస్.పి కలయిక

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని దింపి వేయడానికి అవసర మవుతున్నదని శ్రీ పట్టం తానుపిళ్లై

బొంబాయి, ఆగస్టు 27

భారతదేశాన్ని కూడా కమ్యూనిస్టు దేశంగా కేటాయించాలన్న లక్ష్యంతో కమ్యూనిస్టుపార్టీని బలపరుచుకోడానికి తమ అధికారంలో ఎంత వీలున్నదో అంతనూ కేరళప్రభుత్వం వినియోగించుకుంటున్నదనీ కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాంగ్రెసు-పి.ఎస్.పిలు కలిసికట్టుగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమయిందనీ పి.ఎస్.పి. కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ పట్టం తాను పిళ్లై అన్నారు.

కమ్యూనిస్టు పీడపరిణి, ప్రజాస్వామ్యానికి ఏర్పడిన ఛాలెంజి తొలగేట్లుగా తన పార్టీ అన్ని ప్రజాస్వామ్య శక్తులతోను కేరళలో సహకరించ నిశ్చయించిందని తిరువాన్కూర్-కొచ్చిన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పట్టం తాను పిళ్ళై నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

కేరళలోకమ్యూనిస్టుప్రభుత్వంఏర్పడడంతో రెండుతరహాలపౌరస్వత్వాలు ఏర్పడ్డాయి, ఒకటి కమ్యూనిస్టు పౌరస్వత్వం, మరొకటి కమ్యూనిస్టేతర పౌరస్వత్వం. కేరళ ప్రభుత్వం పూర్తిగా పక్షపాతంతో పనిచేస్తున్నది. పోలీసు శాఖ, న్యాయశాఖ కూడా కమ్యూనిస్టు ప్రభావానికి లోనై పనిచేస్తున్న సంఘటనలెన్నో ఉన్నాయి అని శ్రీ తాను పిళ్ళై అన్నారు.

ఇతర పక్షాలను బలహీన పరిచి వీలయితే మట్టుపెట్టడానికి గాను వధకంపన్ని కేరళ కమ్యూనిస్టులు తమ పార్టీని బలపరుచుకోవేందుకు ఇన్నాళ్ళు ఎన్నో రాజకీయ హత్యలు చేశారని ఆయన పేర్కొన్నారు. అమృత్‌సర్ సెషన్‌తర్వాత కమ్యూనిస్టులు పద్ధతిమార్చుకున్నారంటే తాను నమ్మే స్థితిలో లేనని పులిఎంత చెప్పినా దాని చారలు మాయబోవని శ్రీ తానుపిళ్ళై అన్నారు.

అయితే బొంబాయి రాష్ట్రంలో పి. ఎస్. పి. కమ్యూనిస్టులతో ఎందుకు చేతులుకలిపిందని ఒక విలేఖరి ప్రశ్నింపగా దానికొక ప్రత్యేకోద్దేశం ఉందనీ ఆ ఉద్దేశాన్ని మినహాయిస్తే ఇతర విషయాలలో కమ్యూనిస్టు పార్టీని పి. ఎస్. పి. ఎన్నడూ అభిమానించలేదనీ యీ కలయికఅయినా దేశానికిగాని బొంబాయి రాష్ట్రానికి గాని అపాయకారిగా పరిణమించడానికి పి. ఎస్.పి. అంగీకరించబోదనీ ఆయన వివరించారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గాని ఆహార, కార్మిక సమస్యలనుగాని పరిష్కరించలేదంటూ శ్రీ తానుపిళ్లై తన అభిప్రాయం ప్రకారం కేరళలో అంతర్యుద్ధంమేర్పడిందనీ అన్నారు.

లెబనాన్ సమితి పరిశీలక దళం సభ్యుని మృతి

విప్లవకారులు, ప్రభుత్వ దళాల మధ్య జరిగిన పోరులో తగిలిన గాయాలవల్ల

బీరుట్, ఆగస్టు 27

ఐక్యరాజ్య సమితి లెబనాన్ పరిశీలక దళంలోని కెనడా సభ్యుడు బీరుటు దక్షిణ ప్రాంతంలో గతరాత్రి విప్లవకారులకు, ప్రభుత్వ దళాలకు మధ్య జరిగిన కాల్పుల్లో గాయపడి నేడు మరణించాడు. ఆతనికిఆరుగురుండు దెబ్బలు తగిలాయి. ఇరువర్గాల మధ్య జరిగిన పోరులో ఆయనకు కాకతాళీయంగానే దెబ్బలు తగిలినట్లు సమితి పరిశీలక దళంవారు ప్రకటించారు.

లెబనాన్ ముస్లిం యువజన పక్షనాయకుని హత్య

లెబనీజ్ పారిశ్రామికుల సంస్థ కార్యదర్శి అబ్దుల్లానూరల్లా నిన్న లెబనాన్ ప్లానింగ్ మంత్రిత్వశాఖ భవనం నుండి బయటకువచ్చిన వెంటనే హత్య కావింపబడ్డాడు. నూరల్లా లెబనాన్ ముస్లిం యువజనపక్షం నాయకుడు. ఎవరో ఆతనిని మెషిన్‌గన్‌తో కాల్చి చంపారు. గత సంవత్సరంకూడా ఆతనిపై హత్యాప్రయత్నం జరిగింది.

పంచాయితీ అధ్యక్షుని తొలగింపు

హైద్రాబాదు, ఆగస్టు 27

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కాటేవరు గ్రామపంచాయితీ అధ్యక్ష పదవినుండి శ్రీ కె వెంకటస్వామి 22-8-1958 తేదీ నుండి తొలగిస్తూ స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వు చేశారు.

పంచాయితీలచే అడవుల నిర్వహణ

హైద్రాబాద్, ఆగస్టు 27

గ్రామ పరిసర ప్రాంతాలలోని అడవులను పంచాయితీలు, సహకార సంస్థలు నిర్వహించే విషయంలో సమస్యలు గురించి సమీక్షలో జరుపబడిన చర్చల దృష్ట్యా ప్రభుత్వం క్రింది విధంగా ఉత్తర్వు చేసింది.

ఆయాసమయాల్లో ప్రభుత్వం నిర్ణయించే రేట్లకు వసూలుచేసి ఎరువు ఆకులు, గడ్డివగైరా తీసికొనుటకు పర్మిట్లు యిచ్చే అధికారాన్ని పంచాయతీలకు సంక్రమింప జేయాలనే సూచనను ప్రభుత్వం ఆమోదించింది. కొన్ని షరతులకు లోబడిప్రయోగాత్మకంగా, ప్రతి జిల్లాలోను కొన్ని పంచాయితీలలో యీ పథకాన్ని ఒక సంవత్సరం పాటు అమలు జరిపిచూడాలని ప్రభుత్వం ఆదేశించింది. అదేవిధంగా మేత పర్మిట్లు యిచ్చే అధికారంకూడా ఒక సంవత్సరంపాటు కొన్ని పంచాయితీలకు యివ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. లాభదాయకంకాని, ఉపయోగంలేని పరిసర ప్రాంతాల అడవుల నిర్వహణనుకూడా ప్రతిజిల్లాలోకొన్ని పంచాయితీల పరం చేయాలనికూడా ప్రభుత్వం నిర్ణయించింది.

అడవులకు సంబంధించిన విషయాలలో పంచాయితీలు చేస్తున్న కార్యకలాపాలను పర్యవేక్షించటానికిస్థానిక ఫారెస్టు రేంజరుకు అధికారం వుంటుంది.

శ్రీ పి. రంగారెడ్డి జన్మదినోత్సవం

సెప్టెంబరు 10న కర్నూలులో

కర్నూలు, ఆగస్టు 27

కర్నూలుజిల్లా యువజన కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు శ్రీ ఆర్.వి. శేషాద్రి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి జన్మదినోత్సవం సెప్టెంబరు 10వ తేదీన జరిపివారిని సన్మానించేందుకుగాను,ఒకవిజ్ఞప్తి ప్రకటన చేశారు.

గద్దలూరు తాలూకాలో ముందంజవేసి కాంగ్రెసు ఉద్యమాలన్నింటిలో పాల్గొని కారాగార శిక్ష అనుభవించి, కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగాను, 1955 లో రాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శిగా తరువాత ప్రభుత్వ ఛీఫ్‌విప్‌గావుండి కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేసి ఆంధ్రదేశానికి గొప్పసేవ చేసిన శ్రీ పిడతల రంగారెడ్డిని గౌరవించడము జిల్లాకాంగ్రెస్ వారికి గౌరవమనిఆయన పేర్కొంటూ సన్మానోత్సవానికై విరాళ రూపంగా సహాయపడేవారు జిల్లా కాంగ్రెసు కార్యాలయము, కర్నూలుపేర ఉత్తర ప్రత్యుత్తరాలు ఒరుపాలని కోరారు.

మాక్‌సెషన్ కూపన్లు మీరు కొన్నట్లయితే

ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు ఆరోజే

సర్విస్ + డిస్కౌంట్

మీకు లభిస్తాయి

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

జోర్డాన్‌లోని బ్రిటిష్ సైన్యాలు

ఇప్పట్లో ఉపసంహరింపబడవట

ఒమ్మన్, ఆగస్టు 27

మధ్యప్రాచ్య పరిస్థితిపై అరబ్ తీర్మానాన్ని సంయుక్త రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించినా జోర్డాన్‌నుండి బ్రిటిష్ సైన్యాలు వెంటనే ఉపసంహరింపబడేది లేదని ఇక్కడి బ్రిటిషు మరియు జోర్డాన్ వర్గాలు స్పష్టపరుస్తున్నాయి.

మధ్యప్రాచ్యంలో పరిస్థితులు స్తిమితపడి దురాక్రమణనుంటి జోర్డానుకు భద్రత చేకూరేవరకు ఇక్కడ బ్రిటిషు సైన్యాలు ఉండాల్సినదేనని సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డుకు జోర్డాన్ ప్రధాని హుసేన్ రాజు తెలుపగలరట.

డిసెంబరులో ఘానా ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ఘానా ప్రధాని క్వమేన్ క్రుమాను భారతప్రభుత్వం ఆహ్వానించింది. బహుశాఆయనయీసంవత్సరాంతానికి అంటే డిసెంబరు మాసంలో భారత దేశ పర్యటనకు రాగలడు.

నేడిక్కడ సమాచారాన్ని లోకసభలో ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదతలీఖాన్ వెల్లడించారు.

రహస్యంగా బంగారం చేరవేసిన పాకిస్తాన్ ఏర్‌హోస్టెస్

బొంబాయిలో అరెస్టు

బొంబాయి, ఆగస్టు 27

కరాచీనుండి దొంగతనంగా బంగారాన్ని పట్టుకువచ్చి బొంబాయిలోని ఒక మహిళకు అందజేసి ఆమెవద్ద 26 వేల రూపాయలను తీసుకొని తిరుగు ప్రయాణం చేయబోతున్న ఒక పాకిస్తాన్ ఏర్‌హోస్టెస్‌ను బొంబాయి పోలీసులు అరెస్టు చేశారు.

ఖయిరున్నిసా అను పాకిస్తాన్ఏర్‌హోస్టెస్ యీ మధ్యాహ్నం బొంబాయికివచ్చిన విమానంలో కరాచీనుండి బంగారం తెచ్చింది. ఆ బంగారాన్ని ఆమె రహస్యంగా తన బాసియర్స్‌లో దాచింది. ఆబంగారాన్ని తారాబాయి ఖర్షన్ హుస్సేన్ అనునామెకిచ్చి 26 వేల రూపాయలు తీసుకుంది.

కస్టమ్స్ పోలీసులామెను పరిశోధించి 26 వేల రూపాయల్ని స్వాధీనపరచుకొని అరెస్టుచేశారు. పాకిస్తాన్ విమానం యీ ఏర్ హోస్టెస్ లేకుండానే ఈ సాయంత్రం కరాచీకి తిరిగి వెళ్ళింది.

తిండిగింజల మార్కెట్ లూటీ

ఛత్తీగఢ్‌లో ఉద్రిక్త జనసమూహంచర్య

ఛత్తీగఢ్, ఆగస్టు 27

క్రోధోద్రిక్తమైన జనసమూహం—దాదాపు వెయ్యిమంది— యీ ఉదయము స్థానిక ఆహార ధాన్యాల మార్కెటుపై దాడిచేసి అమ్మకానికై వెలువల ఉంచబడిన గోధుమల్ని ఇతర తిండిగింజల్ని లూటీచేశారు.

ఈలూటీలో ఆడవారు కూడా పాల్గొన్నారు.

పోలీసులు సమయానికివచ్చి లూటీని అడ్డగించారు కనుక కొన్ని దుకాణాలపై దాడి జరుగకుండా సమసిపోయింది.

ఇక్కడగల సరసధరల దుకాణాలలో దుకాణం ఒక్కింటికి రోజుకు 25 మణుగుల గోధుమకన్న ఎక్కువ అమ్మరు. ఇక్కడి జనాభాకు ఈ అమ్మకము ఏమాత్రం చాలదు. దీనితో ప్రజలలో తీవ్ర అసంతృప్తి ప్రబలింది.

ఈ అసంతృప్తి ఈవేళ లూటీక్రింద పరిణమించింది. (యు-పి-ఐ)

ఢిల్లీలో కలరాకు 31 మంది బలి

న్యూఢిల్లీ, ఆగస్టు 27

న్యూఢిల్లీలో కలరా వ్యాధికి నేడు మరో 8 మంది బలి అయ్యారు. కాగా ఇప్పటికి కలరావల్ల రాజధానిలో 31 మంది మరణించారు.

నేడు ఆసుపత్రిలో చేర్చబడిన 31 మందితోపాటు కలరా సోకిన వారి సంఖ్య 230 అని తెలుస్తున్నది.—...

ఇరాన్ భూకంపం

అధికార ప్రకటన

టెహరాన్, ఆగస్టు 27

గతవారం ఉత్తరఇరాన్‌లోని నవాబంద్ ప్రాంతంలో సంభవించిన భూకంపంవల్ల 15 మంది చనిపోయారనీ 115 గ్రామాలు నాశనమయ్యాయనీ అధికార ప్రకటన వెల్వడింది.

మహాత్మాగాంధి ప్రసూతిశాల డబ్బు 30వేలు స్వాహా

ట్రస్టీల్లో ఒకరగు స్థానిక డాక్టరు అరెస్టు

హైద్రాబాద్, ఆగస్టు 27

మహాత్మాగాంధీ ప్రసూతి శాలకు చెందిన 30 వేలరూపాయలను స్వాహా చేసిన నేరంపై 409 ఐ. సి. సి. సెక్షను ప్రకారం నగర పోలీసులు డా॥ ఆర్. కె. కేస్కార్ అను స్థానిక డాక్టరును అరెస్టు చేశారు.

డా॥ కేస్కార్‌ను నేడు పోలీసులు నగర ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా నేడు కోర్టు సమయం మీరిపోయింది. కావున రేపు హాజరు పరచవలసిందిగా మేజిస్ట్రేటు పోలీసుల నాదేశించి డాక్టరును కస్టడీలో ఉంచుకోవాల్సిందిగా తెలిపారు.

డా॥ ఆర్.కె. కేస్కార్‌కు సుల్తాన్ బజారులోసొంతఆస్పత్రి ఉంది. ఆయన మహాత్మా గాంధీప్రసూతిశాల ట్రస్టీల్లో ఒకరు. 1953లోనే శ్రీమతి శాంతాబాయి (ఎం. ఎల్. ఏ) యీ డాక్టర్ పై ఫిర్యాదు చేసింది కేసు నమోదై కూడా తరువాత ఉపసంహరించుకోబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిటీవలగా పాత ఫిర్యాదుపై విచారణ జరుపవలసిందిగా పోలీసుశాఖ నాదేశించింది. పోలీసు దర్యాప్తు ఫలితంగా డా॥ కేస్కార్ అరెస్టు చేయబడ్డాడు ఇంకా దర్యాప్తు సాగుతున్నది.

సందిరి ఎల్లయ్య అధ్యక్షుడు, ఇటికెల పోచయ్య ఉపాధ్యక్షుడు, ఎస్.వి. కట్టూరి ప్రధాన కార్యదర్శి, ఆర్. రాజన్న మరియు ఎన్. నరసయ్య సహాయ కార్యదర్శులు,లక్ష్మన్ కోశాధికారి

మరియు తొమ్మిదిమందిసభ్యులుగా ఎన్నుకోబడిరి.



స్పుత్నిక్‌లో అమర్చడానికి వీలుగా తయారు చేయబడిన చిన్న టేప్‌రికార్డు చిత్రాన్ని యిందు చూడవచ్చు.

15 మంది గెజిటెడ్ ఆఫీసర్లపై బహిరంగ విచారణ

ప్రత్యేక పోలీసు విభాగంవారి కృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ఈ ఏడాది జూన్ లో 15 మంది గెజెటెడ్ ఆఫీసర్లపై బహిరంగ విచారణ జరుపబడింది. వారిలో ఇద్దరు పైన్యానికి, నలుగురు రైల్వేలకు చెందినవారు.

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖ ప్రత్యేక పోలీసు విభాగంవారు మరో 108 గురు ప్రభుత్వోద్యోగులపై దర్యాప్తులు ప్రారంభించారు. వారిలో నలుగురిని లంచాలు పడుతుండగా పట్టుకోడం జరిగింది. ఈ ఏడాది జూన్ నెలలో చేసిన కృషిని గురించి ప్రత్యేక పోలీసు విభాగం వారు సమర్పించిన నివేదికమబట్టి 8 మంది ప్రభుత్వోద్యోగులకు 15 మంది విడి వ్యక్తులకు శిక్ష విధించ బడినట్లు, వారిలో 13 మందికి కఠినశిక్ష, 10 మందికి సామాన్య శిక్ష విధించ బడినట్లు తెలుస్తున్నది.

డిపార్టుమెంటు ద్వారా తీసుకున్న చర్య

ఇద్దరు గెజెటెడ్ ఆఫీసర్లకు ఇంక్రిమెంట్లు నిలిపివేయ బడ్డాయి. 7 గురు నాన్ గెజెటెడ్ ఉద్యోగులను బర్తరపు చేయడం జరిగింది. ఇద్దరు నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు హోదా తగ్గించడం అయింది. 11 మందిని యితర విధాల శిక్షించారు.

ప్రైవేటు కంపెనీల వ్యక్తులకు అక్రమ విధానాలు అవలంబించినందుకుగాను ఎగుమతి దిగుమతి లైసెన్సులు యివ్వకూడదని నిర్ణయించడం అయింది.

జూన్ లో 26 కేసుల్లో ప్రత్యేక పోలీసు విభాగం వారు దర్యాప్తులను పూర్తిచేసి, ప్రాసిక్యూషన్లు ప్రారంభించారు. కలకత్తాలోని పాట్రివాలా అండ్ బ్రదర్స్ కంపెనీ కాలూకు మానేజర్లు డైరెక్టర్లపైన, ఒక కర్మాగారపు ప్రెసిడెంటుపైన ఈ విధంగా చర్య తీసుకోబడింది.

25 మంది విషయంలో డిపార్టుమెంటు రీత్యా చర్య తీసుకోవలసిందిగా ఆయా ఆఫీసులను కోరారు. ఆ 25 మందిలోను ఇద్దరు గెజెటెడ్ ఆఫీసర్లు, 20 మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఉన్నారు.

.....

ప్రభుత్వ పరిశ్రమ నిర్వహణ

మేనేజిమెంట్ లో కార్మికులకు భాగస్వామ్యానికై అభ్యర్థన

సికింద్రాబాద్, ఆగస్టు 27

సోషలిస్టు సమాజ నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ రంగంలోగల పరిశ్రమలందు కార్మికులకు మేనేజిమెంట్ లో భాగస్వామ్యాన్ని వ్యాపింపచేసి సికింద్రాబాదు నగర కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 23, 24 తేదీలలో ప్రత్యేక సమావేశాన్ని జరిపినప్పుడు కోరినది.

కార్మికులు తమ వేతనాల హెచ్చింపుకై జరిపిన కృషిలో విజయాన్ని సాధించుకొనగలిగినందుకు ఈ కమిటీ అభినందిస్తూ ఎ. పి. టి. యు. సి. మరియు హెచ్. ఎమ్. ఎస్. అ మధ్య ఇదేవిధంగా ఎల్లకాలం ఐక్యత కొనసాగాలని సికింద్రాబాద్ నగర కమ్యూనిస్టు పార్టీ కోరినది.

ఇంకా ప్రభుత్వం ఆహార సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించ లేకపోకున్నదని, ఆహార పదార్థాలపై ఆర్డినెన్సు పన్నును వేయగూడదని, భూసంస్కరణల బిల్లు భూస్వాముల రక్షణ బిల్లులా ఉన్నదని ఈ కమిటీ విమర్శించినది.

పదిరోజులలో కొత్త భాషల అభ్యాసం

ఢిల్లీలో ప్రపంచ వైజ్ఞానిక సమితి నిపుణుని ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

లండన్ లో అధ్యాపకశిక్షణ సంస్థలో ఆచార్య పదవిని నిర్వహించిన డా॥ సి. జాబెగ్నో కొత్త భాషలను త్వరగా నేర్చుకొనేందుకు సులభోపాయాలు కనిపెట్టారు. ఈయన రూపొందించిన కొత్త పద్ధతి ప్రకారం, పదిరోజులలోనే ఏ భాషలో అయినా చదువనూ, వ్రాయనూ నేర్చుకోవచ్చును.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అభ్యర్థనపై ఆయన ఢిల్లీలో ఈ నెల 26 వ తేదీ మధ్యాహ్నం ఢిల్లీ యూనివర్సిటీ ఎన్ క్లేవ్ లోని కేంద్ర విద్యా సంస్థలో తన పద్ధతులను ప్రదర్శించారు.

...—

రాష్ట్రాధిక మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి 25 వ తేదీ రాత్రి బయలుదేరి గూడూరు మీదుగా తిరుపతి వెళ్లారు ఆయన మద్రాసు వెళ్లి సెప్టెంబరు 1 న తిరిగి వస్తారు.

విళంబి సం॥ నిజశ్రావణ శుద్ధచతుర్దశి ఉ 10-14 ఘటిల వరకు 12-49 వర్జ్యము.
(శాలివాహన శకము: 1880, 1958 ఆగస్టు 28 గురువారము.

భక్తి మార్గము

"జ్ఞానమార్గము కంటె భక్తిమార్గము సులభము. కాని భక్తి లభించుట కష్టము. భక్తి లభించిన పిమ్మట అంతయు సులభమే. తరువాత ఏవిధమైన సమస్యయు లేదు. అంతయు ఆనందమయమే"

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 28 గురువారము

స్పోర్ట్సు కౌన్సిల్

విద్యార్థుల వ్యక్తిత్వము సంపూర్ణముగా వికసింపవలెననినచో, మానసిక వికాసముతోపాటు శారీరక పుష్టికూడ మిక్కిలి అవసరము. బలహీనమైన శరీరములో మనస్సు సంపూర్ణముగా అభివృద్ధి పొందజాలదు. అందుచేత యువతీ యువకుల విద్యాభివృద్ధితోపాటు, ఆరోగ్యమునకుకూడ ప్రత్యేకప్రాధాన్యత నీయవలసి యున్నది. ఇందుకొరకు కళాశాలలలోను, పాఠశాలలలోను మరియు వీని వెలుపలను, ఆటలకు, క్రీడలకు తగిన ప్రాముఖ్యత యీయవలసి యుండును. ప్రస్తుతము యీ ఆటల ప్రాధాన్యత మన యువతీ యువకులలోను, బాల బాలికలలోను తగినంతగా లేదని తోచుచున్నది. ఇది సరియైన పద్ధతి కాజాలదు. విద్యా ప్రణాళికలో, భావిభారత పౌరుల సక్రమశిక్షణ కార్యక్రమములో క్రీడలకు సముచితస్థానము నీయవలసిన ఆవశ్యకత యెంతయోకలదు. ప్రభుత్వ విద్యాశాఖ యీ విషయమై తగిన శ్రద్ధ దీసికొనుట మిక్కిలి అవసరము.

ఈ మధ్య కొత్తఢిల్లీలోజరిగిన ఒకానొక సమావేశమున, ఆంధ్రప్రదేశ్ నుండి లోకసభకు యెన్నుకోబడిన సభ్యులు ఒకరు మాట్లాడుచు, ఆంధ్రప్రదేశ్ లోస్పోర్ట్సుకు (క్రీడలకు) ఇతోధిక ప్రాధాన్యత నీయవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటన సకాలములో చేయబడినదని చెప్పవచ్చును. ఈ సందర్భమున ఆ పార్లమెంటు సభ్యుడు మనరాష్ట్రములో క్రీడల అభివృద్ధి కొరకు ఒక స్పోర్ట్సు కౌన్సిల్ యేర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలదని కూడ నొక్కి చెప్పియున్నారు. మన ప్రభుత్వము యీ సత్యమును గమనించ వలసి యుండును.

సుమారొక సంవత్సరముక్రింద రాష్ట్ర విద్యా మంత్రిగారు ఒక ప్రసంగములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు త్వరలోనే ఒక స్పోర్ట్సు కౌన్సిల్ యేర్పాటు చేయుట జరుగగలదని ప్రకటించి యుండిరి. ఆ ప్రకటనకు మేము అప్పుడు సంపాదకీయముగా బలపరచి యున్నాము. ఇప్పటికి ఒక సంవత్సరము గడచిపోయినప్పటికిని, ఇంతవరకు స్పోర్ట్సు కౌన్సిల్ యేర్పాటు జరుగలేదు. ఈఆలస్యానికి కారణాలు యేమిటో తెలియవు. మొత్తము మీద ఇప్పుడైనను, శీఘ్రముగా స్పోర్ట్సు కౌన్సిల్ యేర్పాటు జరుగగలదనిఆశించుచున్నాము.

హైదరాబాదు నగరముక్రీడలలో ప్రవీణులకు ప్రసిద్ధిగాంచిన పట్టణము. ఫుట్ బాల్, క్రికెట్, టెన్నిస్ మొదలైన క్రీడలలో ప్రఖ్యాతి గాంచినవారు యెందరో హైద్రాబాదు నగరమున కలరు. నిజాంకళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయము మొదలైన విద్యాసంస్థలకుప్రాతినిధ్యము వహించిన క్రీడల యోధులు హైద్రాబాదు నగరమునగలరు. హైద్రాబాదునగర ప్రజలకుగూడ క్రీడలపైన ఆసక్తిమెండు. పోలీసు చర్యకు పూర్వము హైద్రాబాదులో క్రీడలకు మంచి ప్రోత్సాహము లభించుచుండెను. ఆంధ్రప్రదేశ్ యేర్పాటు జరిగిన తరువాత క్రీడలకు తగినంతప్రోత్సాహము లభించుట లేదను అసంతృప్తి వ్యాపించియున్నది. మొత్తము మీద యీ విషయమై తగినశ్రద్ధ వహించుట మిక్కిలి అవసరము. క్రీడలయందు ఆసక్తి గలవారు మన రాజకీయరంగమున బాధ్యతగల స్థానాలలో కనుపించుచున్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఒక స్పోర్ట్సు కౌన్సిల్ సత్వరముగా యేర్పాటు చేయతలసిన దని మేము ప్రభుత్వమును కోరుచున్నాము. హైద్రాబాదు నగరమునకు, తెలంగాణ ప్రాంతమునకు, యీ స్పోర్ట్సు కౌన్సిల్ లో సముచిత మైన ప్రాధాన్యత లభించగలదని మేము ఆశించుచున్నాము.

ఆర్డినెన్సు పన్ను వ్యతిరేక హర్తాళ్

తెలంగాణా మహాసభ అధ్యక్షుని సమర్థన

హైద్రాబాద్, ఆగస్టు 27

తెలంగాణా మహాసభ అధ్యక్షులు ఎస్. వెంకటస్వామి రేపు ఆర్డినెన్సు మరియు వృత్తిపన్ను ఆక్షేపణ కమిటీ జరుపనున్న చిన్నాపూర్వక హర్తాళం పట్ల పూర్తి సానుభూతిని వ్యక్తం చేశారు.

ఒక ప్రకటనలో వీరు తెలంగాణా ప్రజల ఇబ్బందులు తగ్గడం లేదని అందువల్లనే ఇట్టి హర్తాళాలు అవసర మవుతున్నాయని అన్నారు. భూసంస్కరణల విషయంలో గూడా ప్రభుత్వం రు. 54వందల సాలీనా ఆదాయంగల భూమిని గరిష్ఠ కమతంగా నిర్ణయించ నుండటాన్ని విమర్శించారు.

.....

కుష్ఠు వ్యాధి అదుపు కార్యక్రమం

ఎక్కువ పట్టుదలతో అమలుపరచాలని కర్మార్కర్

కొత్తఢిల్లీ, ఆగస్టు 27

కుష్ఠువ్యాధి అదుపు కార్యక్రమాన్ని ఇంకా ఉద్ధృతం చేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రి డి. పి కర్మార్కర్ కోరారు. కుష్ఠువ్యాధి నివారణ సలహా కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కర్మార్కర్ ఈవ్యాధి కంట్రోలులో సాధించే విజయమే దీని నిర్మూలనకు ఉత్సాహాన్ని రేకెత్తించ గలదని ప్రభుత్వం మరియు అనధికార సంస్థలు ఈ కృషిలో పరస్పరం సహకరించుకోవాలని కోరారు.

...—

కడుపునొప్పికి తాళలేక ఆత్మహత్య

హైద్రాబాద్, ఆగస్టు 27

కడుపునొప్పి బాధకు తాళలేక రెయిన్ బజార్ నివాసి నరసింహ విషంత్రాగి ఆత్మహత్యచేసుకొన్నాడు. తుది సమయంలో ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చినా లాభంలేకపోయినది.

ఇండియా తూర్పు సరిహద్దులో కాల్పుల విరమణ

ఈ సమస్యపై సరైననిర్ణయానికి వచ్చుటకు దోహదకారి కాగలదని నెహ్రూ

న్యూఢిల్లీ, ఆగస్టు 27

ఇండియా తూర్పు పాకిస్థాన్ సరిహద్దున యుద్ధ విరమణ ప్రకటింపబడినది కావున కాల్పులకు సంబంధించిన స్వల్పసంఘటనలు ఏమైనా జరిగినచో వానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరంలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

అంతర్జాతీయ పరిస్థితిపై రాజ్యసభలో చర్చకు సమాధానమిస్తూ ప్రస్తుత ఉద్రిక్త వాతావరణంలో ఇండియా పాకిస్థాన్ సరిహద్దు సంఘటనలలాంటి స్వల్ప విషయాలు లెక్కలోనికి తీసుకొనవలసినవి కావని త్వరలో జరుగనున్న ఉభయ ప్రధానుల సమావేశం ఈ విషయమై సత్ఫలితాల ఇవ్వగలదని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ పరిస్థితిపై ప్రధాని ప్రతిపాదనకు ఒక కమ్యూనిస్టుసభ్యుడు చేసిన సవరణను సభవారు తిరస్కరించారు.

సభలో జరిగిన చర్చకు 40 నిముషాలపాటు సమాధానమిస్తూ ప్రధాని పూర్వ ఒప్పందాన్ని బట్టిఇండియాలోని ఫ్రెంచిలంకల చట్టబద్ధంగా ఇండియాకు అప్పగించడం మరికొంత కాలాన్ని తీసుకొనవచ్చునని ఎందుకనగాఇప్పట్లో ఫ్రెంచి పార్లమెంట్ సమావేశమయ్యే అవకాశం కాన్పించడంలేదని అన్నారు. ఇండోనీషియా విషయమై అక్కడ అమెరికన్ ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకొంటున్నట్టు నిదర్శనాలు ఏవీలేవన్నారు. ఫార్మోజాలోగల కొందరు అమెరికన్లు ఇండోనీషియాలోని తిరుగుబాటుదారులకు మద్దతుఇచ్చి ప్రోత్సహిస్తుండటాన్ని అమెరికన్ ప్రభుత్వ జోక్యంగా తీసుకొనవలిలేదన్నారు. కొంతకాలంనుండి యునైటెడ్ స్టేట్సు ఇండోనీషియా ప్రభుత్వంపట్ల స్నేహవిధానాన్నే కలిగిఉంది కొన్ని కాంట్రాక్టులుగూడా చేసుకొన్నదని వానిని అనుసరించి ఇండోనీషియాకు ఆయుధ సామగ్రి తదితర పరికరాలు చేయబడుచున్నాయని వివరించారు.

వచ్చేనెల తాము పాకిస్థాన్ ప్రధానిని కలుసుకోవడంగురించి ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ తాము ఉభయులూ కలుసుకొని నిర్ణయించుకొన్నాకగూడా ఇండియా తూర్పు పాకిస్థాన్ సరిహద్దులో ఈ కాల్పులు సరిహద్దని పాక్ ప్రధాని నూన్ కు లేఖ వ్రాశామని తెలిపారు. నిన్న మధ్యాహ్నంనుండి అందువల్లనే కాల్పుల విరమణకు ఉభయ ప్రభుత్వాలు నిర్ణయించాయి.

...—

క్రీడారంగంలో సోవియట్ - భారత సంబంధాలు

మాస్కో, ఆగస్టు 27

ప్రస్తుతం భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు రాజకుమారి అమృత కౌర్ సోవియట్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈమధ్య ఆమె సోవియట్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యాయామ క్రీడా శిక్షణ సంఘ కార్యాలయాన్ని సందర్శించి, యీసంఘ ఉపాధ్యక్షుడు మిహైల్ పెప్లయాక్ను కలుసుకున్నారు. వారు సోవియట్ భారత దేశాలక్రీడాసంస్థలమధ్యసంబంధాలను అభివృద్ధిచేయడంగురించి చర్చించారు.

అణుశక్తితో జలాంతర్గామి రవాణా నౌకల నిర్మాణం

ఎయిరోజెట్ జనరల్ కార్పొరేషన్ కృషి

వాషింగ్టన్, ఆగస్టు 27

అణుశక్తితో అతివేగంగా పయనించగల ప్రొపెల్లర్ ఉండని జలాంతర్గామి వాణిజ్య నౌకలను గురించిన ప్రాథమిక వివరాలను అమెరికా పరిశీలిస్తున్నట్లు అమెరికా మేరిటైమ్ ఎడ్మినిస్ట్రేటర్ శ్రీ క్లారెన్సుమోర్సు తెలిపారు.

ఎయిరోజెట్ జనరల్ కార్పొరేషన్ అనే సంస్థ తనశాఖాధికారి యా లేబరేటరీలో దీనికి సంబంధించిన ఎనాలిటికల్, హైడ్రానమికు పరిశీలనలు జరుపుతున్నదని శ్రీమోర్సు అన్నారు. అణుశక్తిని మరింత బాగా నౌకలకు వినియోగించే పద్ధతులను అభివృద్ధి చేయటానికి ఈపరిశోధన ఉద్దేశించబడిందని అన్నారు ఆయన.

అటువంటి జలాంతర్గామి వాణిజ్య నౌక నీటిలో మునిగిఉన్నప్పుడు దాని స్థూలభాగం [హల్] "ఎగురు తుంద"ట. ఈనౌక నీటిలో కొద్దిలోతున ప్రయాణంచేస్తుంది. అంటే దాని తలపైన చాలా తక్కువ మందాన నీటిపొర ఉంటుంది.

పైన ఆనీటిపొరమీద మనుషులు ఉండేగదులు, వాచిగేటింగ్ బ్రిడ్జి, దీపాలు కలిగిన గొండాలా పడవ ఉంటుంది. వాటర్-జెట్—ప్రొపల్షన్ పంపులు అణుశక్తితో పనిచేస్తవి. పైన వడిచే గొండోలాలోమామూలు నౌకాయాన పద్ధతికి గాలిలోఉండే శక్తియంత్రానికి వీలిస్తుంది.

నీటిలో పయనించే ఈ నౌకహల్ (స్థూలభాగం) ఏ ఆకారంలో ఉంటే ఎక్కువ వీలుగా ఉంటుందో శాస్త్రవేత్తలు పరిశీలిస్తారు. అతరువాత గొండాలకు తగిన ఆకారమూ పవర్ ప్లాంటుకు సమూనా పరిశీలిస్తారు. రవాణా అవకాశాలు, సరుకు దింపి, ఎక్కే పరికరాలుకూడా వీరు పరిశీలిస్తారు.

.....

కేంద్రార్థిక మంత్రితో గుజరాత్ కాంగ్రెసు నాయకుల సంప్రదింపులు

బొంబాయి, ఆగస్టు 27

గుజరాత్ కాంగ్రెస్ నాయకులు ముగ్గురు కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయితో గత రాత్రి ఇక్కడ సంప్రదించారు.

వీరు ఖండూభాయ్ దేశాయి, మగన్ భాయ్ పటేల్, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, శాకుభాయ్ దేశాయి, గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి వీరు కేంద్ర ఆర్థిక మంత్రికి గుజరాత్ లోని ప్రస్తుత కల్లోల స్థితిని వివరించి చెప్పారు.

నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో సహాయక చర్యలు

హైద్రాబాద్, ఆగస్టు 27

నెల్లూరు జిల్లా దర్శి, కావలి తాలూకాల్లో 1367 ఫసలీ మెట్టమాగాణి పంటలకు ప్రభుత్వం దిగువ రిమిషన్ మంజూరుచేసింది.

దర్శితాలూకా: (1) మాగాణి భూములు: ఎ. రూపాయికి నాలుగణాల వంతు అంతకు తక్కువ పంటపండిన మాగాణి భూములకుపూర్తి రెమిషన్. బి. నాలుగణాలకు మించి పండిన మాగాణి భూములకు రెమిషన్ లేదు. (2) మెట్టభూములు; ఎ. ఆహారపంటలు. 1. 4 అణాలు. అంతకు తక్కువపండిన ఆహార పంటలకు పూర్తి రిమిషన్, 2. 4 అణాలు మించి, 8 అణాలలోపుపండిన ఆహారపంటకు సగం రెమిషన్.

(ఆహారపంటలలో పప్పుధాన్యములు, కాయధాన్యములు కూడా చేరియుండును.) బి. యితర పంటలు: పప్పుధాన్యాలు, కాయధాన్యములు కాక మిగిలినవి. 1. 4 అణాలలోపు పంటకుపూర్తి రిమిషన్. 2. 4 అణాలు అంతకు మించిన పంటలకు రిమిషన్ లేదు. [మెట్టభూములకురిమిషన్ యిచ్చే విషయంలో ఏపంటయు అందులో సంతృప్తికరంగా పండివుండకూడదు అనే షరతు వుంటుంది.]

కావలి తాలూకా: దిగువ పేర్కొన్న 8 యిరిగేషన్ వనరుల క్రింద 4 అణాలు, అంతకు తక్కువగా పరిపంట పండిన మాగాణి భూములకు పూర్తి రిమిషన్.

ఎ తాళ్లపాలెంలో జాటూరుచెరువు బి. మన్నంగదిన్నె చెరువు, సి. ముసునూరు పెద్దచెరువు, డి. పెద్దచెరువు-శివతరగతి జాయింటు ఆయకట్టు-ముసునూరు, ఇ. ముసునూరులోని మండలి చెరువు యఫ్. తుమ్మలపెంట చెరువు, జి. చెరువువాడ, జాయింటుఆయకట్టు-తుమ్మలపెంటపాన్ ఆనెమడుగుచెరువు

1367 ఫసలీకి చిత్తూరు జిల్లాలో ఆనకూ వాతావరణ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో మెట్టభూములకు ప్రభుత్వం రెమిషన్ మంజూరుచేసింది.

రిమిషన్ రేటు, ఆహార పంటలు కాయ, పప్పుధాన్యాలు సహా-ఎ. పంట 4 అణాలు, అంతకు తక్కువైతే, పూర్తిరిమిషన్. బి. పంట 4 అణాలు మించి 6 అణాలలోపు అయితే సగం రిమిషన్.

దెబ్బతిన్న ప్రాంతాలు: ఎ. మదనపల్లి, పుంగనూరు తాలూకాలు, బి. వాయల్పాడు తాలూకాలోని వాయల్పాడు, మాదికూర్తి, నడిమిచెర్ల, పిలేరు, యర్రవారిపాలెం ఫిర్కాలు, సి. పలమనేరు తాలూకాలోని కొప్పంతూర్పు, పశ్చిమ ఫిర్కాలు, రాళ్ళబుదుగూరుఫిర్కాలోని తంబిగానిపల్లి గ్రామం. డి. చంద్రగిరి తాలూకాలోని కల్లూ మంగళంపేట ఫిర్కాలు, ఇ. చిత్తూరుతాలూకాలోని పూతలపేట, పెనుమూరు ఫిర్కాలు.

తూర్పుబెంగాల్ లో ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్ రద్దు

డక్కా, ఆగస్టు 27

ఇక్కడ కొత్తగా అధికారంలోకి వచ్చినఅవామీలీగ్ మిశ్రమ మంత్రివర్గంనిన్నతొలి సమావేశంలో తూర్పు పాకిస్థాన్ లో గవర్నర్ అమలుపరచిన ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్ను రద్దుచేసినది.

అహ్మదాబాద్ సత్యాగ్రహంలో సమితి చేరిక

నేడు 23 గురిమహిళా సత్యాగ్రహుల అరెస్టు

అహ్మదాబాద్, ఆగస్టు 27

ఇక్కడ స్మారక సత్యాగ్రహం ప్రారంభింపబడిన దాదిగా ఈ ఆందోళన మహాగుజరాత్ జనతాపరిషత్తుతో సంయుక్త మహారాష్ట్ర సమితి చేతులు కలుపడం ఇదే మొదటిసారి. సమితిచే పంపబడిన 23 మహిళా సత్యాగ్రహులు నేడు సత్యాగ్రహంచేసి అరెస్టు అయినారు వీరు మానెక్ చౌక్ ప్రాంతంనుండి సత్యాగ్రహం చేయడానికి బయలుదేరగా ప్రజ ఉత్సాహంతో స్వాగతమిచ్చినది. పూల మాలలతో అలంకరించినది. ఈ సత్యాగ్రహుల జట్టు రెండుగా చీలి అరగంట వ్యవధిలో రెండు జట్లు సత్యాగ్రహంచేసి అరెస్టు అయినాయి. మూడు గేట్లవద్ద కర్ఫ్యూ ఉల్లంఘించబడినది. సత్యాగ్రహులు ద్విభాషా రాష్ట్రం విభజింపబడాలని మృత వీరుల స్మారకచిహ్నం ఏర్పరచబడాలని నినాదాలు చేశారు. స్మారక సత్యాగ్రహం ప్రారంభించబడి నేటికి పదకొండు రోజులు.

క్విమోయ్ దీవిపై కాల్పులు

తైపే, ఆగస్టు 27

క్విమోయ్ దీవిపై నేటిఉదయం నుండి చైనా ప్రజారిపబ్లిక్ కాల్పులు సాగిస్తూనే ఉన్నదని నేషనలిస్టు రక్షణ మంత్రాంగం ఒకప్రకటన చేసినది —

వాషింగ్టన్ కు సీనియరు రైల్వే ఉద్యోగుల పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

భారతీయ రైల్వేల అభివృద్ధికి అదనపు ఋణం సంపాదించడానికి ప్రపంచ బ్యాంకుతో రాయబారాలు జరిపే నిమిత్తం రైల్వే బోర్డు రవాణా సభ్యుడు శ్రీ కె. బి. మాథుర్, రైల్వేల ఆర్థిక కమీషనరు శ్రీ జె. దయాల్, న్యూఢిల్లీనుంచి వాషింగ్టన్ కు ఆగస్టు 29 న బయలుదేరి వెళ్తారు. ప్రపంచ బ్యాంకుతో సమావేశాలు సెప్టెంబరు 2 న ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

న్యాయశాస్త్ర పరిశీలన సంఘం పునర్నిర్మాణం

ఆలోచనలో వున్నదని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 27

చట్టాల సవరణకు సంబంధించిన పనిని పూర్తిచేయడానికి న్యాయశాస్త్ర పరిశీలన సంఘాన్ని పునర్నిర్మించేఆలోచన వున్నదనీ, అయితే న్యాయ పరిపాలనాశాఖ సంస్కరణలపై నివేదిక అందినమీదటనే యీ పునర్నిర్మాణం జరుగుతుంది కాబట్టి దాని స్వరూపం ఎలావుంటుందో యిప్పుడే చెప్పడం సాధ్యంకాదనీ కేంద్ర న్యాయ వ్యవహారాలమంత్రి శ్రీ ఆర్. యం హజార్నవీస్ లోక్ సభలో శ్రీయుతులు వి. కె. ధాంగేఅ కృష్ణ అలీఖాన్లు అడిగిన ప్రశ్నకుచెప్పిన సమాధానంలోపేర్కొన్నారు.

న్యాయశాస్త్ర పరిశీలక సంఘం రెండుభాగాలక్రింద పనిచేస్తోంది. న్యాయ పరిపాలనాశాఖ సంస్కరణలను మొదటిభాగం, చట్టసవరణలను రెండవభాగం పరిశీలిస్తున్నారు. మొదటి భాగంవారు తమ నివేదికను వచ్చేనెలలోగా అందచేస్తారు. రెండవ భాగంపని పూర్తిచేయాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది.

జాతీయ సమైక్యతా సాధనగోష్ఠి చర్చా బృందాల నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 27

విద్యద్వారానూ ఇతర సాధనాల ద్వారానూ జాతీయ సమైక్యతను సాధించడం ఎలాగో చర్చించడానికి జాతీయ సమైక్యత సాధనగోష్ఠి ఏర్పాటు చేయబడింది. ఈగోష్ఠి మూడు బృందాలుగా చీలిపోయి యీ మూడు విషయాలను గురించి విడివిడిగా చర్చించింది:

1 జాతీయ సమైక్యతకు ఆర్థికసాంఘిక విషయాలుగల సంబంధం.

2. జాతీయ సమైక్యతా సాధనలో విద్యాసంస్థలు వహించవలసిన పాత్ర.

3. జాతీయ సమైక్యతను పెంపొందించడానికి విచ్ఛేదక శక్తులను నిరోధించడానికి సారస్వతం మొదలైన సాంస్కృతిక సాధనలను ఎలా వినియోగించుకోవాలి? అనేది.

చర్చా బృందాలు చేసిన ప్రధాన నిర్ణయాలలో గోష్ఠి ఆమోదించినవి ఇవి:-

1. సాంఘిక ఆర్థిక అసమానతలు దేశ సమైక్యతకు ప్రతిబంధకాలనీ, దేశాన్ని త్వరలో ఆర్థికంగా అభివృద్ధి చేసి సర్వులకు సమానావకాశాలు కల్పించాలనీ గోష్ఠి అభిప్రాయపడింది.

ప్రాథమిక మాధ్యమిక విద్య సార్వజనీనం కావాలి; మారుమూలలోని అర్హులైన వ్యక్తులకు విద్యార్థి వేతనాలు ఇచ్చి ఉన్నత విద్యాభ్యాసానికి వారికి అవకాశం కల్పించాలి.

2. భారత ప్రజలలో అంతర్గతంగా ఉన్న ఐకమత్యాన్ని అవగతం చేసుకోడానికి భారతదేశ చరిత్రను అధ్యయనం చెయ్యాలి. దేశంలోని వివిధ ప్రాంతాల సాంఘిక పరిస్థితిని గురించి విశ్వవిద్యాలయాలు పరిశోధనలు జరపాలి.

3. భారతదేశంలోని వివిధజాతీయ భాషల అభివృద్ధికి ఒక క్రమబద్ధమైన కార్యక్రమాన్ని రూపొందించాలి. వివిధ విశ్వవిద్యాలయాలలో భారతీయ భాషల బోధనకు డిపార్టుమెంటులను ఏర్పాటు చేయాలి. అనువాదాలు సాగించాలి. ప్రతి భాషలోని ఉత్తమ గ్రంథాలను ఇతర భాషల కాలూకు లిపులో వ్రాయించాలి.

ప్రతి ప్రాంతీయ భాషలోని ఉత్తమ గ్రంథాలను (సుమారు 100) యితర ప్రాంతీయ భాషలలోనికి అనువదించాలి.

ఈ కార్యక్రమ నిర్వహణలో విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంస్థ జాతీయ గ్రంథమండలి, సాహిత్య అకాడమీ మొదలైన సంస్థలు ప్రముఖ పాత్ర వహించాలి.

4. భారతీయ భాషలలో వాడే సాంకేతిక పదజాలం వీలైనంతవరకు ఒకే రీతిగా ఉండాలి. యీ పదజాలం ఇంగ్లీషు భాషలో వాడే సాంకేతిక పదజాలానికి వీలైనంత సన్నిహితంగా ఉండాలి.

5. అనువాదకులకు శిక్షణ యివ్వడానికి యూనివర్సిటీలు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి. ఒక భాషా ప్రాంతంలోని విద్యార్థులు మరొక భాషాప్రాంతంలోని విశ్వవిద్యాలయంలో యిట్టి శిక్షణ తరగతులలో చేరడానికి అవకాశం కల్పించాలి. విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయసంస్థ ఇందు నిమిత్తం ఫెలోషిప్పులు, విద్యార్థి వేతనాలు ఏర్పాటు చేయాలి.

6. ఆయా రాష్ట్రాలలో పెట్టే పాఠ్య గ్రంథాలు జాతీయ ఐక్యతకు దోహదం చేసేవిగా ఉండాలి. ఇట్టి పాఠ్య గ్రంథాలను ఎంచుకొనే నిమిత్తం ఒక జాతీయ సలహామండలిని నియమించాలి. ఈ మండలిలో ప్రముఖ విద్వాంసులను విశ్వవిద్యాలయాల అధ్యాపకులను సభ్యులుగా నియమించాలి. ఈ మండలి పాఠ్య గ్రంథాల రచనను గురించి సలహా లిస్తుంది.

7 ఆయా భారతీయ భాషల వ్యాకరణాన్ని సుగమం చెయ్యాలి. లిపులను కూడా వీలైనంత వరకు సరళీకృతం చేసి, సన్నిహితంగా ఉన్న లిపులను ఏకీకృతం చేయాలి. భారత దేశంలోని లిపుల సంఖ్యను తద్వారా సన్నిహిత భవిష్యత్తులోనే నాలుగైదు లిపులకు తగ్గించ వచ్చును.

8. భారతీయ జీవిత విధానాన్ని వివరించే సారస్వతాన్ని వివిధ ప్రాంతాల ప్రజలకు అందేట్టుచెయ్యాలి ఒకే లిపిలో ద్విభాషాత్రి భాషాబహుభాషా నిఘంటువులను తయారు చెయ్యాలి. విశ్వవిద్యాలయాలు అఖిలభారత ప్రాతిపదికపై ఇట్టి నిఘంటువులను తయారు చేయవచ్చును.

9. ప్రతి విశ్వవిద్యాలయంలోను వీలైనన్ని ప్రాంతీయ భాషలను బోధించడానికి ఏర్పాట్లు చెయ్యాలి.

10. విశ్వవిద్యాలయాలు ఉపన్యాసాలు, సాయంత్రపు తరగతులు, సాంఘిక సేవా కార్యక్రమాలు మొదలైనవిఏర్పాటుచేసి, విశ్వవిద్యాలయాలకు జనబాహుళ్యానికి మధ్య ఉన్న అంతరాన్ని తొలగించాలి. ఈ పథకాల నిర్వహణ నిమిత్తం విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాలు తగు ఆర్థిక సహాయము చెయ్యాలి.

11. విశ్వవిద్యాలయాలలోను కళాశాలలలోను జాతీయ సమైక్యతకు దోహదంచేసే సామాన్య విద్యా తరగతులు ఏర్పాటు చేయాలి. విశ్వవిద్యాలయ స్థాయిలో భారత జాతి క్రమ పరిణామాన్ని గురించి విశాసాన్ని గురించి ఉపన్యాసాలు ఏ

ప్రకటన

తాలూకా వ్యవసాయ సహకారసంఘ కార్యాలయము
లిమిటెడ్ రిజిస్టర్ నెం. (20287) రామన్నపేట
జి॥ నల్గొండ.

ఇందుమూలముగా యీ సంస్థయొక్క వాటాదారులకు తెలియచేయునది యేమనగా ఈ సంఘము యొక్క 1958 వార్షికోత్సవము జరుపుటకు 28-9-1958 తేది యేర్పాటు చేయబడినది. యిందులో యథాప్రకారంగా సంస్థయొక్క వ్యవహారముల రిపోర్టు మొత్తం కార్యనిర్వాహకవర్గ యెన్నికలు జరుగును. తామేవైన ప్రతిపాదనలు పంపదలచినచో ప్రకటన తేదినుండి (10) రోజులలోపల యీ కార్యాలయానికి అందచేయగలరు. తదుపరి వ్యవస్థ సంఘ నిబంధనలకు అనుకూలముగా జరుపబడును.

ఇట్లు
ఎ. లక్ష్మీనర్సింహారావు
కార్యదర్శి.



కాల్చిన సిగరెట్ల ముక్కలను రైలు పెట్టెలో వేయకూడదు.

మీ కంపార్టుమెంటులోపల "స్టో" ను వెలిగించవద్దు.

ప్రేలుడు వస్తువులు, అపాయకరమైనవి మరియు నిప్పు అంటుకొను వస్తువులకు అనుమతి లేదు. మరియు లగేజివలె తీసికొని వెళ్ళకూడదు.

సెంట్రల్ రైల్వే మీద ప్యాసింజరు రైళ్ళలో 1958 సం॥ మార్చినెలతో అంతమైన సంవత్సరములో 49 అగ్ని ప్రమాదములు జరిగినవి. దీనివల్ల ద్రవ్య నష్టమేగాక జన నష్టముకూడ కలిగినది.

సెంట్రల్ రైల్వే.

విజయవంతమైన 6 వ సంయుక్త వారము
ప్రభా పిక్చర్స్

ఆడపెత్తనం

తా॥ అంజలీదేవి, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ, సూర్యకళ.

దీపక్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
మరియు రామా టాకీస్ — వరంగల్.

నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.
(CIMA)

నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకుసాటిలేని ఉత్తమకథావస్తువు ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రము.

శ్రీ ప్రొడక్షన్స్
మంచి మనసుకు మంచి రోజులు
[తెలుగు]

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ, వేణు.

సాగర్ హైదరాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥
మరియు: మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.
రాజశ్రీ పిక్చర్స్.
(CIMA)

హెచ్.ఎస్.సి. పరీక్షా నియమాల సవరణ

హైదరాబాద్, ఆగస్టు 26

పూర్వ హైదరాబాద్ ప్రభుత్వ సెకండరీ విద్యాబోర్డువారి హైయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్షా నియమాలలో 21 వ రూల్‌కు ప్రతిపాదించబడిన సవరణ ప్రకారం పరీక్షప్యాసైన అభ్యర్థుల్ని మూడు తరగతులుగా విభజిస్తారు.

సరాసరి 60 శాతం మార్కులు వచ్చేవారు ప్రథమ శ్రేణి, 45 శాతం వచ్చేవారు ద్వితీయ శ్రేణి, అంతకు తక్కువ వచ్చేవారు తృతీయ శ్రేణిలో నూ కృతార్థులవుతారు.

రేడియో

హైదరాబాద్

405.4 మీ (740 కిలోసై)
42.02 మీటర్లు (7140 కిలోసై)

శుక్రవారం, ఆగస్టు 29

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 ఎమ్. ఎస్. మహాదేవన్ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 భవానీసింగ్, బృందము: భజన్ (ఎ.భ), 9-00 ప్రసార సమాప్తి.

405.4 మీ (740 కిలోసై)
30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 భజన్, గీత్ (భ), 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-45 విరామ సంగీతము (భ), 1-50 తె-వా 2-00 శాస్త్రీయ సంగీత్ (భ). 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన.

60.14 మీ (4988 కిలోసై)
405.4 మీ (740 కిలోసై)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 కె. ఎస్. వెంకటరామయ్య వయొలిన్, వి. త్యాగరాజన్: వయొలిన్ వి. నాగరాజన్: మృదంగం ఉమయాళ్‌పురం ఎస్. కోదండరామ అయ్యర్: ఘటం (మద్రాస్‌నుండి రిలే) 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగమ్ సంగీత్: జోస్యుల శ్రీరామమూర్తి 9-50 గాంధీ చర్చ 10-00 ఎమ్. బేగ్: తుమ్రీ 10-15 షేక్ దావూద్: తబ్లా 10-30 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తి రంజని: రామదాసు కీర్తనలు 7-00 తె-వా, 7-15 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్ 8-00 అం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ (ఎ.భ), 1-30 శాస్త్రీయ వాద్య సంగీత్ (భ). 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 కె. ఎస్. వెంకటరామయ్య వయొలిన్, వి. త్యాగరాజన్: వయొలిన్ (మద్రాస్‌నుండి రిలే) వి. నాగరాజన్: మృదంగం ఉమయాళ్‌పురం ఎస్. కోదండరామ అయ్యర్: ఘటం 9-00 అం-వా, 9-15 నిమిత్తమాత్రము నాటిక రచన: లత 9-30 సుగమ్ సంగీత్: జోస్యుల శ్రీరామమూర్తి 9-50 విరామ సంగీతము 10-00 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్ 10-30 వాతావరణ సూచన.

గుడిపాటి వెంకటచలం

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, ఆగస్టు 27

120- పౌండ్లు. వల్లా ఒక్కంటికి

పొడ్డుబియ్యం	55-0-0	57-0-0
వెంబర్లు కొ॥	57-0-0	59-0-0
సాంబర్లు కొ॥	66-0-0	69-8-0
మూకలు	35-0-0	42-0-0
వరంగల్ సాగు॥	68-0-0	72-0-0
కందులు పెద్దవి	57-0-0	59-0-0
కందులు చిన్నవి	48-0-0	50-0-0
మినుములు	49-0-0	50-0-0
పెసలు	50-8-0	51-0-0
తెల్లం	42-0-0	50-0-0
పెసళ్లు	56-8-0	58-0-0
తెల్లజొన్నలు	39-8-0	40-8-0
పచ్చజొన్నలు	38-0-0	39-0-0
మిరపకాయలు	140-0-0	180-0-0
పసుపు	55-0-0	56-0-0
పుల్లిగడ్డ కొ॥	15-0-0	20-0-0
చింతపండు కొ॥	46-0-0	57.0-0
నల్లవులువలు	88-0-0	88-8-0
తెల్లనువ్వులు	100-0-0	115-0-0
బోధన్ శక్కర	(సం॥18)	106 0-0
పెద్దకందిపప్పు	74-0-0	76-0-0
చిన్నకందిపప్పు	70-0-0	74-0-0
పెసరపప్పు		64-0-0
పెసరపప్పు		85-0-0
మినుపపప్పు	65-0-0	66-0-0
లంకపిండి	64-0-0	65-0-0
ఆముదాలు	64-0-0	65-0-0

12 పౌండ్ల మణుగు

అల్లం	9-0-0	10-0-0
యెల్లిగడ్డ	10-0-0	12-0-0
పల్కు నూనె	17-2-0	17-4-0
ఆలుగడ్డలు	4-14-0	5-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన పరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

దేశసౌభాగ్యానికి బాలలే పట్టుగొమ్మ

సంక్షేమ సంస్థ సమావేశంలో
శ్రీ పంత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 27

క్లిష్టమైన పరిసరాలలో నివసించవలసి ఉన్నందున, వికలాంగ బాలల మనః కాయాలు వక్రగతి పట్టకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని దేశీయాంగ మంత్రి, శ్రీ గోవిందవల్లభ పంత్ యిక్కడ శిశు సంక్షేమ సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

కుటుంబ సౌఖ్యానికే గాక, దేశ సౌభాగ్యానికి కూడా బాలలే పట్టుగొమ్మలనీ, అందువల్ల వారి సర్వతోముఖ వికాసానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలనీ శ్రీపంత్ అన్నారు. మొత్తం బాల జనాభాతో పోల్చిచూస్తే బాల నేరస్థుల, వికలాంగ బాలల సంఖ్య చాలా స్వల్పం కావడం అదృష్టవిశేషమనీ, వారి అభ్యుదయానికి పాటుపడుతూ, వారు తమ సృజనాత్మక శక్తులను సద్వినియోగ పరుచుకునేందుకు మనం తగు అవకాశాలు కల్పించినట్లయితే, దేశం తప్పక శ్రేయస్సును సాధించగలదని శ్రీ పంత్ అన్నారు.

పిల్లల పెంపకంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ అయితే వారిని పెంచడంలో తల్లులకు తల్లులేసాటి అని శ్రీ పంత్ చెప్పారు. మారిన యీ యుగములో కూడా "దండం దశగుణం భవేత్" అన్న పాత కాలపు సూక్తిని తండ్రులు పూర్తిగా మరచినట్లులేదనీ, పిల్లలు ఆదర్శప్రాయంగా పెరగడానికి దండ ప్రయోగం ఉత్తమము కాదని తల్లులు గుర్తించడం ముదావహమనీ దేశీయాంగ మంత్రి అన్నారు.

ప్రభుత్వం దానంతటదే ఏమీ చేయలేదని చెబుతూ శిశు సంక్షేమ కృషికి తమ సహకారాన్ని అందచేయవలసిందని సాంఘిక కార్యకర్తలకూ, విద్యావేత్తలకూ శ్రీపంత్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ప్రసంగించడానికి తనకు అవకాశం కల్పించినందుకు శ్రీమతి ఇందిరా గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ, శిశుసంక్షేమ సంస్థ పాగిస్తున్న కృషిని శ్రీపంత్ ప్రశంసించారు. ఇంకా జరుగవలసినవని పోల్చిచూస్తే, ఇంతవరకూ జరిగినవని స్వల్పమే అయినా, శుభారంభమైనందుకు అందరూ సంతోషించాలని ఆయన అన్నారు.

మన సమస్యలన్నిటినీ మన దేశపు పరిస్థితుల కనుగుణంగా పరిష్కరించుకోవాలనీ, ఇతర దేశాల పద్ధతులను అనుకరించడం వాంఛనీయం కాదనీ శిశు సంక్షేమసంస్థ సాగించే కృషికి తన అండదండలు ఎప్పుడూ లభిస్తాయనీ అంటూ దేశీయాంగ మంత్రి తనప్రసంగాన్ని ముగించారు

ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు

ఇబ్బందుల విచారణకు కమిటీని వేయాలని అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 27

తెలంగాణా ఉద్యోగుల ఇబ్బందుల విచారణకు ప్రస్తుతంగల ఉన్నతాధికార కమిటివలెనే ఆంధ్ర ప్రాంత ఉద్యోగుల ఇబ్బందుల విచారణకు గూడా ఒక కమిటీనివేయవలసినదిగా సెక్రెటేరియెట్ వర్కిసెస్ అసోసియేషన్ కోరినది.

రాష్ట్ర ప్రభుత్వానికి ఈఅసోసియేషన్ అందచేసిన మెమొరాండంలో పూర్వ హైదరాబాద్ రాష్ట్ర ఉద్యోగులకుగల రక్షణలపట్ల తాము అసూయ చెందడం లేదని అయితే తమప్రయోజనాల రక్షణకుగూడా ఒక ఉన్నతాధికార కమిటీని వేయాలని అభ్యర్థించినది.

.....

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు

విచారణ కమిటీలో ప్రాతినిధ్యం గూర్చి విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 27

వ్యవసాయ కార్మికుల కనీస భృతి విచారణకై ప్రభుత్వం ఏర్పరచిన కమిటీలో యజమానులు మరియు కార్మికుల ప్రతినిధులుగా తమవారినే నియమించడాన్ని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ సెక్రెటేరియట్ నిరసించినది.

అసెంబ్లీలో ప్రతిపక్షంగా మాత్రమే కాక వ్యవసాయ కార్మికులలోగూడా కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన బలం కలదు. ఈకమిటీలో అందువల్ల ప్రతిపక్ష ప్రతినిధి తప్పనిసరిగా తీసుకొనబడాలి అని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కోరినది.

.....

బాలుని మృతి

హైదరాబాద్, ఆగస్టు 27

నజాముద్దీన్ అను పిల్లవాడు ఆడుకొంటూ ఒక పాత బస్సు చేసిన్ పై ఎక్కగా అది తలక్రిందులయి అతని మీదపడి తలకు బలమైన దెబ్బలుతాకి మరణించాడు.

సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలలో

కోళ్ళ పెంపకం, చేపల పెంపకం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

సమాజ వికాస కార్యక్రమ ప్రాంతాలలో కోళ్ళ పెంపకం దిన దినాభివృద్ధి చెందుతూ విశేషంగా ప్రజాదరణ పొందుతున్నదనీ, 1 విధ జిల్లాకులకు 1958 మార్చి ఆఖరువరకూ 525,000 మేలురకం కోళ్ళు పంపిణీచేశారనీ, చేపల ఉత్పత్తి కార్యక్రమం ఇంకా అభివృద్ధి చెందవలసి వున్నదనీ కేంద్ర సమాజ వికాస మంత్రి శ్రీ ఎస్. కె. డే లోకసభలో శ్రీ వి. నాయర్ అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కలసికట్టుగా వ్యవహరింప యు.పి.పి. మరియు స్వతంత్రుల నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 27

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని యు.పి.పి. మరియు స్వతంత్ర సభ్యులు కార్పొరేషన్‌లోను మరియు బయట అన్ని వ్యవహారాలలోను కలసి కట్టుగా వ్యవహరించడానికి నిర్ణయించుకొన్నారు. ఈకార్పొరేటర్ల సమావేశం గతవారంజరిగినది.



6 వ సంయుక్త వారము
ఒ. పి. నయ్యర్ శ్రావ్యమయిన సంగీతముతో
మిత్ర ప్రొడక్షన్స్ "ఫాగున్"

తా॥ మధుబాల, భారత్‌భూషణ్, జీవన్, నిమీ, ధుమల్, కాము.
దర్శకత్వం: బి. మిత్రా.

అశోక్ హైదరాబాద్. లిబర్టి హైదరాబాద్.
ఆఖరిరోజు: మనోహర్ - సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-30 గం॥
విజయా రిలీజ్
Trupix

నేటి రాత్రి నేటి రాత్రి
జంటనగరములలో వేలాది ప్రేక్షకులు అత్యద్భుతంగా పొగడుచున్న అసమాన చిత్రము.
ఇంపైన సంగీతము, మనోహర నృత్యములతో మిమ్ముల ఆనందపరచు ఉత్తమగాథ.

యహూది

తా॥ సొహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్‌హుసేన్, అన్వర్, కక్కు, & కమలాలక్ష్మన్.

నిర్మాత: సాదిక్ బి. వాచ. దర్శకత్వం: బిమల్ రాయ్.
సంగీతం: శంకర్ జైకిషన్.

జమ్ ఖుద్ హైదరాబాద్. రాయల్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్.
29-8 58 నుండి హబీబ్ - నాంపేడ్.
జమ్‌ఖుద్ మరియు రాయల్ థియేటరులలో నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక న్యూటినీలు.
(Trupix) (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

రేపు సా॥ 3-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల
లా & ఆర్డర్ కొఱకు ప్రేమను త్యాగముచేయబడిన ఉత్తమ కథావస్తువు.

జార్ ప్రొడక్షన్స్ వారి
24 గంటలు

- తారాగణం :-
* షకీల.
* ప్రేమ్‌నాథ్,
* కె. యన్. సింగ్,
* మారుతి,
* షమ్మి,
* నిషి తదితరులు.

దర్శకత్వం:- ద్వారక కోస్లా. సంగీతం:- బిపిన్‌దాబుల్.

ఒకే పర్యాయము:
లిబర్టి & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.
రేపు 3 ఆటలు:- 3-30, 6-30 మరియు 9-30 గం॥
CIMA రషీద్ మెహతా రిలీజ్.

లావోస్ అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్

నిరవధికంగా సమావేశాన్ని వాయిదావేయ నిర్ణయం

లండన్, ఆగస్టు 27

లావోస్ ఇంటర్ నేషనల్ కంట్రోల్ కమిషన్ భవిష్యత్తుగూర్చి గత జూన్‌లో బ్రిటిష్ మిలిటరీ అటాచ్ స్టేట్ కమాండర్ అలాన్ బుల్ సోవియటు రాయబారి జార్జ్ మలిక్ మధ్య ప్రారంభమైన సంప్రదింపులు ప్రతిష్టంభనతో అంతమైనాయి.

ఇండో చైనాపై 1954 లో జెనీవాలో జరిగిన సభకు బ్రిటన్ సోవియట్ యూనియన్‌లు సమష్టి చైర్‌మన్‌లు. ఇందులో ఈ కమిషన్‌ను రద్దుచేయాలన్న లావోస్ కోర్కెను బ్రిటన్ సమర్థిస్తుండగా సోవియటు యూనియన్ ఇంకా కొనసాగింపబడాలని కోరుచున్నది.

ఐతే, కమిషన్‌ను రద్దుచేయకుండా దీని పనిని నిరవధికంగా వాయిదా వేయుటకు ఈరెండుదేశాలు అంగీకరించాయని ఈ నిర్ణయం కమిషన్‌లోని మిగతా సభ్యత్వ దేశాలగు ఇండియా, కెనడా, పోలెండ్ ప్రభుత్వాలకు తెలుపబడినదని చెప్పబడుచున్నది.

.....

తాలూకా గ్రంథాలయ మహాసభ

గుంటూరు, ఆగస్టు 27

ఈ నెల చివరి వారములో జరుగవలసిన గుంటూరు తాలూకా గ్రంథాలయ మహాసభ కొన్ని అనివార్యమైన కారణములవలన వాయిదా వేయడమయినదనియు, తేదీలు ముందు ప్రకటింపబడునని గుంటూరు తాలూకా గ్రంథాలయ సంఘాధ్యక్షులు తెల్పుచున్నారు.

.....

శ్రీ భక్తమార్కండేయ భజన మండలి

దేవరకొండ, ఆగస్టు 26

తేది 16-8-58నుండి 22-8-58వరకు మండలికరపుర శ్రీమల్లికార్జునస్వామి ఆలయములో సప్తాహముప్రతినిత్యము ఉదయము, సాయంత్రము శాస్త్రీయముగా మంత్రతంత్రములతో, మరియు శాస్త్రీయందు పురాణ కాలక్షేపము అమోఘతరం భజనలతో, తీర్థ ప్రసాద, మంత్రపుష్పాలతో మహావైభవముగా జరుపబడినది. పురప్రముఖులు, పురజనులు అతి సంఖ్యలో కిళల్లోని మండలికి విరాళములుయిచ్చిపారు. ఎనిమిదవ రోజు ఉదయము శ్రీనామల్లికార్జునస్వామిని వసంతోత్సవంతో సేవపై ఊరేగించి యిక్కడికి 8 మైళ్ళ దూరంలో వున్న భీమనవల్లి తటాకములో స్వామివారి పూజామాలిన్యము గంగలో కలుపబడినది. ఈ ఊరేగింపులో సుమారు రెండు వేలమంది పాల్గొన్నారు. తిరిగి మధ్యాహ్నము 1 గంటకు సుమారు 1500 మంది ఆలయములో అన్నదానము చేయబడినది.

అంతర్జాతీయ బ్యాంకు ద్రవ్యనిధి

సభ్యత్వదేశాల వాటాల హెచ్చింపుకు యు ఎస్. యోచన

వాషింగ్టన్, ఆగస్టు 27

అక్టోబర్‌లో కొత్తఢిల్లీలో అంతర్జాతీయ బ్యాంకు మరియు ద్రవ్యనిధి గవర్నర్ల సమావేశం జరిగినప్పుడు యునైటెడ్ స్టేట్సు వీరికి వివిధ దేశాలు ఇచ్చే విరాళాల మొత్తం హెచ్చింపుకు ఒక ప్రతిపాదన చేయగలదని నిన్న ఐసెన్‌హోవర్ వెల్లడించాడు. ఈ సమావేశంలో ఆర్థికాభివృద్ధి ప్రణాళికలకై ఇచ్చుదీర్ఘకాలిక ఋణాల అజమాయిషీకిగాను కొత్త ప్రపంచ బ్యాంకు స్థాపనకుయునైటెడ్ స్టేట్సు ఒక ప్రతిపాదన చేయగలదట గూడా.

.....

హైద్రాబాద్ కేంద్రసహకార సమితి

హైద్రాబాద్, ఆగస్టు 27

హైద్రాబాద్ కేంద్ర సహకార సమితివారి ఆధ్వర్యమున జరుపబడుచున్న ప్రాంతీయ సహకార బోధక పాఠశాలలో 18 వ మారిగా జరిగిన పరీక్షలందు ఉత్తీర్ణులుగాని విద్యార్థులు పైసంస్థయొక్క సెక్రటరీ గార్కి, 1958 సెప్టెంబరు 15 వ తేదీలోపుగా వారి దరఖాస్తులను రు. 5/- లు పరీక్ష రుసుముతో పంపవలెను. గ్రూపులు పూర్తిచేయవలసిన విద్యార్థులు తిరిగి పూర్తిచేయునవకాశము కల్పించు నిమిత్తం ఈపరీక్ష కొలది కాలములో మరల జరుపనిశ్చయించడమైనది. ...

మైకా ఎగుమతి వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

1959 59లో 5,55లక్షల హండ్రెడ్ వైట్‌ల ముడిమైకా ఉత్పత్తిఅయింది. ఆ సంవత్సరం సుమారు 4.3 లక్షల హండ్రెడ్‌వైట్‌ల మైకా ఎగుమతి అయింది. భారతదేశంనుంచి మైకాను దిగుమతి చేసుకొనే దేశాలలో అమెరికా ప్రథమ స్థానాన్ని, బ్రిటన్ ద్వితీయ స్థానాన్ని ఆలంకరిస్తున్నవి. అమెరికాకు సుమారు 1.8 లక్షల హండ్రెడ్ వైట్‌లు బ్రిటనుకు సుమారు. 98 లక్షల హండ్రెడ్ వైట్‌లు, పశ్చిమ జర్మనీకి 42,000 హండ్రెడ్‌వైట్‌లు, నార్వేకుసుమారు 36,000 హండ్రెడ్‌వైట్‌లు ఫ్రాన్సుకు సుమారు 24,000 హండ్రెడ్‌వైట్‌లు, జపానుకు సుమారు 22,000 హండ్రెడ్ వైట్‌లు ఎగుమతి అయింది. ఇటలీ, ఆస్ట్రేలియా, కెనడా, స్వీడెన్, బెల్జియం, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, పోలెండ్, చెకోస్లావాకియా మొదలైన దేశాలు కూడా ఇండియానుంచి మైకాను దిగుమతి చేసుకున్నాయి

16 వ సంయుక్త వారము



రీగల్ హైద్రాబాద్. సెలెక్ట్ బొల్లారం.

జి. ఆర్. టాకీస్ -హనుమకొండ. రంజిత్‌టాకీస్ -రాయ్‌చూర్

9 వ సంయుక్త వారము

రాజ్‌కపూర్ & మాలాసిన్హా తమ నటనాకౌశలమును చూపించిన అత్యుత్తమ చిత్రము.

రూప్‌కళా పిక్చర్స్

* పర్వరిష్ *

తా॥ నజీర్‌హుసేన్, లలితాపవార్, కృష్ణకాంత్, మహమ్మద్ మరియు రాధాకృష్ణ.

ప్యాలెస్ హైద్రాబాద్.

చివరిరోజు... రమల్ హైద్రాబాద్.

రేపటినుండి అజంతా సికింద్రాబాద్.

(Trupix) మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

విద్యా సంస్కరణలను గూర్చి ప్రాంతీయ చర్చా గోష్ఠి

శ్రీ సయ్యిద్ స్వాగతోపన్యాసం

న్యూఢిల్లీ, ఆగస్టు 27

దక్షిణప్రాచ్య ఆసియా దేశాలలో విద్యా సంస్కరణను గురించి సమితి వైజ్ఞానిక సాంస్కృతికసంస్థ జరుగుతున్న ప్రాంతీయ చర్చాగోష్ఠిలో భారత ప్రతినిధివర్గ నాయకుడు, ఇండియా ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి అయిన శ్రీ కె. జి. సయ్యిద్ స్వాగతోపన్యాసంచేస్తూ ఇలా ప్రసంగించారు:

ఈ గోష్ఠిలో పాల్గొంటున్న వివిధ దేశాల చరిత్రలో యీ నాడు ఒకక్లిష్ట దశ సంప్రాప్తమైంది ఈ దేశాలు ఇటీవలనే రాజకీయంగా స్వాతంత్ర్యం సంపాదించుకోవడం జరిగింది లేదా జరుగుతోంది ఈ నాడు యీ అన్ని దేశాలు సాంఘిక రాజకీయ, ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నాయి సామాన్య మానవునికి మేలు తరమైన జీవితాన్ని సిద్ధింపజేయడానికి కృషిచేస్తున్నాయి. జాతీయ జీవితంలో విద్యకు తగు ప్రాముఖ్యం యిస్తేనేగాని మేలుతరమైన జీవితాన్ని సిద్ధింపజేయడం సాధ్యంగాదని యీ దేశాలన్నీ గుర్తించాయి. జాతీయ ప్రణాళికలను రచించి ఆ ప్రణాళికల పరికారం కార్యకలాపాలను సాగించడం అనేది ఇటీవలనే ప్రారంభమైంది. ప్లానింగు అధికారులు నూతన విద్యావిధానాన్ని అమలు జరపడానికి తగిన పాలక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇందుకు కావలసిన ధనాన్ని సేకరించే ఉపాయాలనుఅన్వేషించాలి. అవసరమైన సిబ్బందికి శిక్షణ యివ్వడానికి ఏర్పాట్లు చెయ్యాలి. సమగ్రమైన దృష్టితో వివిధ సమస్యలను పరిశీలించి సమన్వితమైన విధానాన్ని రూపొందించాలి ఏ ప్రాథమిక దశలోనో మాధ్యమిక దశలోనో ఉండి విడివిడిగా సంస్కరణలు ప్రవేశ పెట్టడంతగదు. విద్యా విధానం యొక్క నాణ్యం అభివృద్ధి చెందడమే కాకుండా విద్యాసార్వజనీనం అయేటట్టు చూడవలసిఉంది. మన దేశం ప్రజాస్వామిక దేశం అవడంవల్ల పాఠశాలలను అసంఖ్యాకంగా అభివృద్ధి చేయడం అవసరమని ఒక వంక ఆందోళన జరుగుతోంది. మరో వంక విద్యావేత్తలువిద్యావిధానాన్ని సంస్కరించాలని ఆందోళన సాగిస్తున్నారు. మనకున్న పరిమితసాధన సంపత్తితో ఈ రెండింటినీ ఏక కాలంలో కొనసాగించడం దుష్కరం అవుతున్నది. అందువల్ల మనం మధ్యేమార్గాన్ని అవలంబిస్తున్నాము. 6,14 ఏండ్ల మధ్య వయస్సుగల బాల బాలికలందరికీ, ఉచిత నిర్బంధ విద్యను నేర్పడానికి మనం ఒక ప్రణాళికను రూపొందించాము. కాని 6-11 ఏళ్ళమధ్యవయస్సుగల పిల్లలకు విద్యనేర్పడం మనతక్షణ లక్ష్యంగా నిర్ణయించుకున్నాము. 36 కోట్ల జనాభాగల మన దేశంలో యీ తక్షణ లక్ష్యాన్ని సాధించడమే ఎంతో దుర్ఘటనమనిపిస్తోంది. మరో వంక విద్యావిధానాన్ని సంస్కరించడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయి. విద్యాబోధన విధానాలను సంస్కరించడానికిమాధ్యమిక పాఠశాలలలోను త్రైయినింగు కళాశాలలలోను సమూల పథకాలు ప్రారంభమైనాయి. విద్యా విధాన సంస్కరణకు సంబంధించిన పరిశోధనా సంస్థలేకాక వెలకొల్పబడ్డాయి బేసిక్ స్కూళ్ళు, ప్రాథమిక పాఠశాలలు పునర్వ్యవస్థీకరిస్తున్నాయి. విద్యావిధానాన్ని అంతర్జాతీయదృక్పథంనుండికూడా పరిశీలించి తగుసంస్కరణలు చేయవలసి ఉంది.

ఒక ఉత్పాతం మానవ కల్పితమైనదైనా, ప్రకృతి జన్యమైనదైనా ప్రపంచంలో ఏ ప్రాంతంలో సంభవించినా, దాని ప్రభావం మనుష్యజాతి అంతటి మీదా ప్రసరిస్తుందనే విషయం విస్మరించరాదు ప్రపంచంలో విజ్ఞానంవల్ల సాంకేతిక శాస్త్రంవల్ల కలిగిన పరిణామాలను మనం గుర్తించాలి, సంపన్న జీవితాన్ని సాధించడానికిసర్వులూసహకరించాలి; లేదా సర్వనాశనంతప్పదు అందువల్ల అంతర్జాతీయ శాంతిసామరస్యాలకు విద్య దోహదం చేయవలసి ఉంటుంది. ఇది కేవలం ఉపన్యాసాల ద్వారా పుస్తకపఠన ద్వారా సాధ్యమయే విషయంకాదు. శిశువులమనస్సులో చిన్నతనం నుండి ఉత్పన్నమయే సంఘర్షణలను ఉద్రేకాలను ఉపశమింపజేసే మార్గం అన్వేషించాలి. ప్రపంచం ఆత్మగౌరవానికి ఆయత్తం అవుతున్నదని విద్యావేత్తలు తదితరులు ఆందోళన చెందుతున్నారు విద్య ద్వారానే ప్రపంచాన్ని వినాశంనుంచి సంరక్షించడం సాధ్యం కాకపోయినా, విద్యావేత్తలు యీ పరిస్థితిని కొంతవరకు మెరుగు పరచడానికి తోడ్పడగలరు. ఆటంబాంబుశక్తి జిహింసాశక్తికన్నా మిన్న అని నమ్మకం కల్గిన, మానవుని మంచి తనంలో విశ్వాసం ఉన్న విద్యావేత్త ఎవరూ, కీడు మంచితనాన్ని జయిస్తుందని నమ్మలేరు. అట్టి విశ్వాసం మనలో లుప్తమైనట్లయితే భవిష్యత్తు అంధకార బంధురంగా తోచక మానదు.

పాండిచేరికి కొత్త ప్రభుత్వ కౌన్సిల్

నిర్మాణానికి అసెంబ్లీ యునైటెడ్ గ్రూప్ ఆయత్తత

పాండిచేరి, ఆగస్టు 27

పాండిచేరి రాష్ట్ర ప్రాతినిధ్య సభలో కొత్తగా ఏర్పడిన మిశ్రమ పక్షం ఇందు తొమ్మిదిమంది కాంగ్రెస్ నుండి వైదొలగినవారు 11గురు ప్రతిపక్ష సభ్యులుకలరు. రేపు నూతన చీఫ్ కమిషనర్ ఎల్. ఆర్. సింగ్‌ను కలసి తాము ప్రభుత్వ కౌన్సిల్‌ను ఏర్పరచే సత్తా కలిగి ఉన్నామని తెలుపనున్నారు. ఈ కొత్త పార్టీ అసెంబ్లీ యునైటెడ్ గ్రూపుగా వ్యవహరించ బడుచున్నది. 38 మందిగల పాండిచేరి ప్రాతినిధ్య సభలో దీని బలం 20.

చీలిపోయి ఈ గ్రూపులో చేరిన కాంగ్రెస్ సభ్యులలో ఒకరగు చంద్రశేఖర చెట్టియార్ చీఫ్ కమిషనర్ తమ గ్రూపును ప్రభుత్వ కౌన్సిల్ ఏర్పరచ ఆహ్వానించగలదని విశ్వసిస్తున్నామని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. కొత్త ప్రభుత్వ కౌన్సిల్‌లో ఏయే సభ్యులుండాలో ప్రస్తుతం చర్చలు ఈ గ్రూపులో సాగుతున్నాయి.

—...

జ్యోతిర్వేద సంసత్

హైద్రాబాద్, ఆగస్టు 27

జ్యోతిర్వేద విషయకములగు గోష్ఠులనేర్పరచుటకును, తగు విమర్శనల ప్రోత్సహించుటకును నెలకొల్పబడిన పై సంసత్ పక్షమున బది 31-8-1958 శక. 9-6-1880 ఆదివారం రోజున పగలు గం. 8 0 లకు 11-1-535 మైలారంగడ్డ సీతాఫల్ మండి సికింద్రాబాద్‌లో సమావేశము జరుగును. శ్రీ మాధవశర్మగారు జ్యోతిశ్శాస్త్రమును గురించి ఉపన్యసింతురు.

—

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థి రిట్ పిటీషన్

హైద్రాబాద్, ఆగస్టు 27

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జస్టిస్ రంగనాథ్ చెట్టి ఎన్. నరసింహస్వామి అను 15సంవత్సరాల విద్యార్థిచే పెట్టుకొనబడిన రిట్ పిటీషన్ విచారణకు అనుమతించారు. ఆంధ్ర ప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎజుకేషన్ 1958మార్చిలో జరిగిన ఎస్.ఎస్ ఎల్.సి. పరీక్షలో ఈతను అక్రమ పద్ధతుల అనుసరించాడని ఈతని ఫలితాన్నిరద్దు చేయడంపై ఈ రిట్ దరఖాస్తు పెట్టుకొనబడినది.

...—

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దబత్తిబజార్, ఫోన్. నెం. 4890

హైద్రాబాదు, ఆగస్టు 27

బంగారం	107-12-0
అశోక చీపులు	108-4-0
సవరను	71-0-0
వెండి తు. 100 కి.	182-8-0
చిల్లర తు. 1 కి.	1-18-6

ఏదేశాని కాదేశం తన ప్రత్యేక పరిస్థితులకు అనుగుణమైన విద్యా సంస్కరణలను ప్రవేశ పెట్టుకోవలసి ఉంటుంది, అయినా, విద్యయొక్క లక్ష్యాలలోను ఆశయాలలోను ఒక దేశానికి యింకో దేశానికిమధ్య తేడా ఉండడానికి వీలులేదు శిశువు యొక్క వ్యక్తిత్వం చాలా అమూల్యమైనదనీ, దానిని అభివృద్ధిచేసి అంతర్నిహితంగా ఉన్న శక్తులను వెలార్చడమే విద్య ధ్యేయమనీ మనం నమ్ముతున్నాము. మనం సంపన్నమైన జీవితాన్ని వాంఛిస్తున్నామనీ అర్థం కాదు. ఆధ్యాత్మికంగాను సాంస్కృతికంగాను కూడా సంపన్నమైన జీవితాన్ని కోరుతున్నామని అర్థం కేవలం గ్రంథస్థమైన విజ్ఞానం లేదా సాంప్రదాయికమైన విద్య సమకాలీన జీవితానికి చాలదని మనం అంగీకరిస్తున్నాము. నిర్మాణాత్మకమైన కృషికి విద్యా వ్యవస్థలో తగు స్థానం కల్పించాలి. వ్యక్తి సమాజంలో అంతర్భాగమనీ సమాజంనుండి తాము పొందిన దానికి ప్రతిఫలంగా సమాజానికి అతడు కొంత తిరిగి యివ్వాలనీ, అప్పుడే అతని జీవితం సార్థకం అవుతుందనీ గ్రహించాలి.

ఈ సమావేశంలో మన సమష్టి లక్ష్యాలు ఆశయాలను గురించే కాక, మన విద్యా వ్యవస్థలోని లేదాలను గురించి కూడా చర్చించగలమని విశ్వసిస్తున్నాను.

వ్యక్తిగతంగా మనం అవలంబించే ప్రవర్తనకు జాతీయంగా మనం అనుసరించే విధానాలకూ ఎంతో తేడా ఉంటోంది. ఈ వ్యత్యాసాన్ని తొలగించే బాధ్యత విద్యావేత్తలపై ఉన్నది

సేలుటాక్స్ పర్‌చేజింగ్ టాక్స్ విధింపు

నిరసనగా 600 మంది కార్మికుల ఊరేగింపు

మా.వి.) భువనగిరి, ఆగస్టు 27

భువనగిరిలో దాదాపు 30 సంవత్సరములనుండి ఆముదం చేరాట్నములచే వందలకొద్దికుటుంబాలు జీవనోపాధిని గడుపుచుండినవి. ఇప్పుడు దాదాపు నలుబై (40) చేతి ఆముదం రాట్నములు నడుపబడుచున్నవి. వీటిపై దాదాపు ఆరువందల (600) మందికి జీవనోపాధి వెళ్ళుచున్నది. యిట్టి సమయములో సేల్‌టాక్స్ అధికారులు చేతి రాట్నములపై పన్ను విధించి యిక్కడి వర్తక సంఘమునకు చేతి రాట్నములవారికి ఆముదాలు యివ్వవద్దని చెప్పటంవల్ల వర్తకులు చేతి రాట్నముల వారికి సరుకు యివ్వనిరాకరించుటవలన దాదాపు రెండు మాసములనుండి ఇవి బొత్తిగా మూసివేయబడినవి. దీనివలన 22-8-58తేదీ నాడు సేల్‌టాక్స్‌డిప్యూటీ కమిషనర్ ఇక్కడికి వచ్చిన సందర్భంలో వారికి చేతి రాట్నముల కార్మికులు దాదాపు (600) మందిఊరేగింపుతో పోయితమ కష్టనష్టాలు విన్నవించుకొనినారు పై అధికారి (చేతిరాట్నముల కార్మికుల) కష్టాలు సావధానముగ విని వారు పై అధికారులతో చర్చించి తగు సహాయము చేయగలననినుడివిరి.

ప్రభుత్వమువారు చేతి పరిశ్రమల అభివృద్ధి పరచుటలో కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయుచు ఒకవైపు నుండి చేతి పరిశ్రమయగు ఆముదం రాట్నములపైకి రానీయకుండా పన్నులు విధించుట సరిగాలేదని కార్మికులు ఈ అధికారికి నివేదించారు.

—

కర్నూలు జిల్లాలో శాంతిభద్రతలకై చర్యలు

ప్రభుత్వం గైకొనాలని

కోవెలకుంట్ల టి. సి. సి. తీర్మానం

కోవెలకుంట్ల, ఆగస్టు 27

కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘ సభ్యులు ఈనెల 16, 17 తేదీలలో సమావేశమై జిల్లాలో యితర రాజకీయ పార్టీలవారు కాంగ్రెసుపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ వెంటనే ప్రభుత్వము జిల్లాలో శాంతిభద్రతలకు తగు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.

తర్వాత జిల్లాలో జరిగిన హత్యలను గురించి శాసనసభలోను మండలిలోను సభ్యులు పలువురు ప్రస్తావించడం వల్ల ప్రజల్లో ఆందోళన ఏర్పడింది. కర్నూలు పట్టణంలో జరిగిన హత్య కమ్యూనిస్టుపార్టీవారే చేశారనడంలో అతిశయోక్తి లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ జిల్లాలో గూండాలు చేస్తున్న పెద్దమనుష్యులను, పరోక్షంగా ప్రత్యక్షంగా చేస్తున్న అసత్య విమర్శలను గమనించి కాంగ్రెసు కార్యకర్తలకు శాంతిభద్రతలను సమకూర్చాలని తాలూకా కాంగ్రెసు కోరింది.

కాంగ్రెసు శాసనసభ్యులు, మండలి సభ్యులు, జిల్లా కాంగ్రెసు సంఘంవారు ఈ విషయంలో సమగ్ర పరిశీలనజరిపి, ప్రభుత్వ ఉద్యోగస్తులతో నొక ఉపసంఘం ఏర్పాటు చేయాలని గూడా పేర్కొనబడింది.

స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు విరాళాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి న్యూఢిల్లీలో క్రిందటిసారి సమావేశమైనప్పుడు, 525 స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు 16,41,992 రూ. విరాళాలను మంజూరు చేసింది.

ఇందులో 5,76,160 రూ 250 శిశు సంక్షేమ సంస్థలకు, 7,81,480 రూ. 194 మహిళా సంక్షేమ సంస్థలకు మంజూరు అయింది. 54 సామాన్య ప్రజా సంక్షేమసంస్థలకు 2,35,942 రూ. 28 వికలాంగుల సంక్షేమ సంస్థలకు 79,400 రూ. మంజూరు చేయబడింది.

ఆయా రాష్ట్రాలలోని 4 కార్మిక శాలికల హాస్టళ్ళకు 17,000 రూ. గ్రాంటు మంజూరు చేయబడింది.

—

గ్రామం మార్పు

హైద్రాబాద్, ఆగస్టు 27

మెదక్ జిల్లా నారాయణఖేడ్ తాలూకా సవర్గాన్ గ్రామం, నిజామాబాదుజిల్లా బస్వాడ తాలూకాకు మార్చబడింది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుంది.

తెనాలి సర్వోదయ మండలి

800 సర్వోదయ పాత్రిల ప్రతిష్ఠాపన

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి సభ్యుల ప్రత్యేకసమావేశంతో ఇక్కడ కార్యక్రమం ప్రారంభించబడినది. మండలి సభ్యులు శ్రీనాథు సుబ్రహ్మణ్యము శ్రీప్రభాకర్‌జీ శ్రీ గోరా ఈమ్మెత్తల కేశవరావు, కోదండరామిరెడ్డి, ఆర్. కె. రామలింగారెడ్డి వి. వీరబ్రహ్మం, డా॥ వెంపటి సూర్యనారాయణ, రామకృష్ణధూత్ గారలు హాజరయ్యారు. మొత్తం11మందిసభ్యులలోను 9మంది హాజరైరి. శ్రీ మోతే నారాయణరావుగారు అస్వస్థులుగా నుండుటచేత శ్రీ అచ్యుతకాయి చేశపాండేగారు వినోబాదగ్గర ఆయన సేవలో నిమగ్నులయి వుండుటచేత సమావేశానికిహాజరుకాలేకపోయారు.

శ్రీకృష్ణాకన్ను ఆసుపత్రిలో మండలి సభ్యులతో గూడ ఆంధ్రలోని ఇతర సర్వోదయ భూదాన కార్యకర్తలు చర్చాగోష్ఠికి సమావేశమయ్యారు. అఖిలభారత ఖాదీగ్రామోద్యోగులబోర్డు జనరల్ డైరెక్టరు శ్రీ రాఘవన్‌గారు ఆంధ్రప్రదేశ్ కస్తూర్బా ట్రస్టీనుండి శ్రీమతి బుచ్చికృష్ణమ్మగారు ప్రతినిధులుగా వచ్చారు. శ్రీ సి. కేశవరావుగారు సమావేశానికి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. నిర్మాణ సంస్థల సమన్వయము, సర్వోదయపాత్రి ఈ సమావేశములో చర్చనీయాంశాలుగా ఎన్నుకోబడ్డాయి.

నిర్మాణ సంస్థల సమన్వయము యొక్క అత్యవసరాన్ని పేర్కొంటూ దీనికై అనుసరించవలసిన విధానాలు సూచిస్తూ సర్వోదయపాత్ర యొక్క కార్యక్రమాన్ని సమర్థిస్తూ, శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీ కామరాజు హనుమంతరావు, శ్రీ లవణం, కె. వేం. నృ. అప్పారావు, కొమరగిరి నారాయణరావు, తుమ్మల సీతారామమూర్తి చౌదరి, వి. వెంకటరామారావు, మొ. మల్లిఖార్జుననావు, రామకృష్ణధూత్, వి. వెంకటరెడ్డి. బి. లక్ష్మీపతి, ఏ. సూర్యనారాయణ గా॥ మాడిక్యరావు, బి. నరసింహులుగారు, కోదండరామిరెడ్డిగారు, హనుమయ్య. బుచ్చికృష్ణమ్మ ఎన్. బాలకృష్ణారెడ్డి వై. వి. రాఘవన్‌గార లుపన్యసించిరి.

—

తెనాలి బాలకళాపరిషత్తు

తెనాలి, ఆగస్టు 27

ఇటీవల తెనాలి బాల కళాపరిషత్తు సమావేశము శ్రీ పోలిశెట్టి నాగభూషణం నాయుడు బి. ఎ. మునిసిపల్ స్పెషలాఫీసర్‌గారిచే ప్రారంభించబడెను. సభకు శ్రీయలమంచిలి వెంకటప్పయ్యగారుఅధ్యక్షతవహించిరి. సభలో శ్రీ ఎల్. ముక్తేశ్వరరావుబి.ఎస్.బి.ఇ.డి స్థానిక హైస్కూలు హెడ్‌మాస్టరుగారు శ్రీ డా॥ వెంపటి సూర్యనారాయణ, సర్వోదయ కార్యకర్తగార్లు ఉపన్యసించిరి శ్రీఆవుల గోపాలకృష్ణమూర్తి ఎమ్.ఎ.ఎల్.ఎల్.బి.గారు పరిషత్తు అధ్యక్షులు వక్తలను పరిచయం చేసిరి.

శ్రీనాగభూషణం నాయుడుగారు తమ ఉపన్యాసములో ఇట్లనిరి. ఈబాలకళాపరిషత్తు దినదినాభివృద్ధి చెంది ఈ ప్రాంతంలోనిబాలబాలికల అభివృద్ధికి తోడ్పడాలని ఈలాటి సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు ఒక పబ్లిక్ థియేటరు నిర్మించుకొనుట చాల అవసరమనియు కళలకు పుట్టినిల్లయిన ఈ తెనాలిలో పబ్లిక్ థియేటరు లేకపోవుటచాలవిచారకరమనియుదానిని సమకూర్చి చేయవలసినదిగా కళాకారులకు,ప్రజలకు విజ్ఞప్తి చేసిరి. బాలకళాపరిషత్తు అభివృద్ధికి తల్లిదండ్రులు ఎక్కువగా విరాళాలిచ్చితోడ్పడవలసినదని చెప్పిరి. కళాపరిషత్తుకు రూ.116లు విరాళమిచ్చిరి. తరువాత బాలకళాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆవుల గోపాల కృష్ణమూర్తిగారుతిరుపురమల్లు శ్రీరాములుగారు, ఎమ్. చలపతిరావుగారు బూతుమల్లి వాస్తవ్యులు శ్రీజి. ఎస్. ప్రభాకరావుగారు తాతకోటి వీరయ్యగార్లు రూ. 116లు వాగ్దానం చేసిరి. మరియు ఎల్. ముక్తేశ్వరరావుగారు ఎమ్. చక్రపాణిగారు, నాగేశ్వరశర్మగార్లుకూడ విరాళాలు వాగ్దానం చేసిరి. మొత్తం రూ. 1200 విరాళాలు వచ్చినవి. అనంతరం బాలబాలికలచే వైజ్ఞానిక ప్రదర్శనము డ్యాన్సులు భరతనాట్యములు చేయబడినవి. శ్రీ ఆర్. రామిరెడ్డి కళాపరిషత్తు కార్యదర్శిగారి అభివందనములతో కార్యక్రమము ముగిసినది. ఆ రోజు ఉదయం శ్రీమతి ఎం.సుభద్ర బి.ఎ బి.ఇ.డి. గారిచే జాతీయ జండ బి.వి.వి. సుబ్బరాయశాస్త్రి గారిచే పరిషత్తు జండా ఆవిష్కరించబడెను పరిషత్తు కార్యదర్శి శ్రీ ఆర్. రామిరెడ్డిగారిచే వచ్చిన కళాపరిషత్తు సభ్యులకు అల్పాహారవిందు ఏర్పాటు చేయబడెను.—

1958 సం॥రపు మద్రాసు వినోద ప్రదర్శనాల పన్ను - ఆంధ్రప్రదేశ్ విస్తరణ. సవరణ చట్టంలో లోగడనే అమలు జరిపిన 1వ సెక్షను మినహా మిగిలిన యావత్తు నిబంధనలు 1958 అక్టోబరు 1వ తేదీనుండి అమల్లోకి రాగలవని ప్రభుత్వంప్రకటించింది.

ప్రకటన

భువనగిరి తాలూకా వ్యవసాయ సహకార సంఘము లిమిటెడ్ (టాకా) యొక్క సమస్తసభ్యులకు తెలియపరచునేమనగా ది. 29-9-58 ఆదివారంరోజున 1958 సంవత్సరమునకు సంబంధించిన మహాసభ జరుపబడుచున్నది. అందులో వార్షిక కార్యనివేదిక సమర్పించబడును మరియు ఉప నియమావళి (42) సూత్రమునుసరించి (6) కార్యవర్గ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుపబడును. లాటరీవేయగా దిగువ ఉదాహరింపబడిన (6) కార్యవర్గ స్థానాలు ఖాళీ యగుచున్నవి.

1. ధాన్యపు బ్యాంకు — 1. సిందుపట్ల 2. అనంతవరముపట్టి భువనగిరి
2. పరపతి మరియు ఇతర సంఘములు — 1. పరపతిసంఘము యాదగిరిపల్లి 2. .. .. రేనుకుంట.
3. వ్యక్తులు — 1. శ్రీ కె పురుషోత్తమరెడ్డిగారు 2. శ్రీ పట్నం క్రిష్ణమూర్తిగారు

పై ఖాళీయైన స్థానాల యెన్నికల గురించియు మరియు ఇతర అమూల్య ప్రతిపాదనలు పంపించ నుద్దేశించు వాటాదారులకు విజ్ఞప్తి చేయునదేమనగా ది. 8-9-58 సోమవారము సాయంత్రము 5 గంటల వరకు మొత్తం ప్రతిపాదనలు కార్యదర్శివద్దకు పంపించగలరు. గడువు దాటినట్లు యే ప్రతిపాదనలు అంగీకరింపబడవు. నియమావళి ప్రకారము వచ్చిన ప్రతిపాదనలు యెజండాలోచేర్చి మహాసభ జరుపు స్థలము మరియు సమయము 15 రోజుల ముందు తెలుపబడును.

ఇట్లు

ది 28-8-1958 కార్యవర్గమువారి పక్షమున,

యస్. చెన్నయ్య

కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

విద్యుచ్ఛక్తి శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖలో వర్క్‌చార్జిడ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో దిగువ పేర్కొన్న పదవులలో నియమించబడుటకై అభ్యర్థుల వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

పదవుల పేర్లు:- 1. మొదటి గ్రేడ్ ఫోర్‌మన్-ఆటోమోటైల్స్-
2 మొదటి గ్రేడ్ ఫోర్‌మన్-వర్క్‌షాపులు-

జీతం స్కేలు:- రు. 125-5-175-10-225

పదవుల సంఖ్య:- 1వ. అంశం క్రింద-2
2వ. అంశం క్రింద-1

యోగ్యతలు, అనుభవం:-

ఆపరేషన్ మరియు మెయింటెనెన్సు పనులు, మరియు లేక నిర్మాణపు పనులలో బాధ్యతగల పదవిలో 5 ఏండ్ల ప్రత్యక్షానుభవంతోపాటు ఎల్.ఎం.ఇ. లేక ఎల్.ఎఇ. యోగ్యత

లేక

ఆపరేషన్ మరియు మెయింటెనెన్సు పనులు, మరియు లేక నిర్మాణపు పనులలో బాధ్యతగల పదవిలో 10 ఏండ్ల ప్రత్యక్షానుభవంతోపాటు 4వ. ఫారం ఉత్తీర్ణత.

గమనిక:- 1. యీ పదవులు పూర